నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 28-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:119 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

పలు దారులు
పంచభూతాల్లో ఐక్యం
మర్త్య ధ్రువాలు.

సాగర యుద్ధం
రాష్ట్రాల జలదాహం
అశాంతి మార్గం.

నీటి ఒనరు
జనజీవన పోరు
సంధితో తీరు

కార్తీక మాసం
దీప కాంతుల మణి
నిసికి చితి.

విధి విలాసం
స్వర్గనరక ధామం
విశ్వాస రస్తా

– రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజాయి

కలెక్టర్లు, ఎస్పీలకు
రేవంతుని ఆదేశం!
అమలు చేసి చూపిస్తే
అదే గొప్ప సందేశం!.

అభయ హస్తమిచ్చె ప్రభుత
పేదవారి పై ఆలన !
సమస్యల పరిష్కారమె
రాష్ట్రాన ప్రజా పాలన !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

'రాజరాజేశ్వరి' సన్నిధిలో మంత్రి పొన్నం పూజలు

తిమ్మాపూర్, డిసెంబర్ 27 : తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్ గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి అమ్మవారి ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదం అందజేశారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బండారి రమేష్, కొత్త తిరుపతి రెడ్డి, మండల కో ఆప్షన్ తాజొద్దిన్, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, అధికార ప్రతినిధి ఎల్కపెల్లి సంపత్, గవ్వ రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి నరేందర్ రెడ్డి, డీసీసీ ఆఫీస్ ఇంఛార్జి గోపు మల్లారెడ్డి, మైనార్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఎస్ కే సాజిద్, 8వ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మనవేణి రమేష్ యాదవ్, నాయకులు బుదారపు శ్రీనివాస్, శ్రీగిరి రంగారావు, జాప ప్రశాంత్ రెడ్డి, కుంబాల లింగయ్య, ముంజ శ్రీకాంత్, తొర్తి అరవింద్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

హైవేలపై పొగమంచు విధ్వంసం.. పెద్ద సంఖ్యలో వాహనాలు ఢీ.. ముగ్గురి మృతి

లక్నో, డిసెంబర్ 27: రోడ్లపై పొగమంచు విధ్వంసం సృష్టించింది. లక్నో ఎక్స్‌ప్రెస్‌వే, తాజ్ ఎక్స్‌ప్రెస్‌వే, ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వేపై మూడు పెద్ద ప్రమాదాలు జరిగాయి. ఈ మూడు ఎక్స్‌ప్రెస్‌వేలపై రెండు డజన్లకు పైగా వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.కాగా 30 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో 15 మందికి పైగా పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులందరినీ సమీప ఆసుపత్రికి తరలించారు. లక్నో-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ వేపై బుధవారం ఉదయం ఆరు వాహ నాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 14 మంది గాయప డ్డారు. ఉన్నావ్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఎక్స్‌ప్రెస్‌వేపై ముందుకు వెళుతున్న కంటైనర్ అకస్మాత్తుగా బ్రేకులు వేసింది. అలాంటి పరిస్థితిలో వెనుక వస్తున్న బస్సు దానిని ఢీకొట్టింది. ఇంతలో మరో నాలుగు వాహనాలు కూడా వచ్చి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే బంగార్మావు సీహెచ్‌సీలో చేర్పించారు.

ఆరు గ్యారంటీల దరఖాస్తు పత్రం, లోగో ఆవిష్కరణ

హైదరాబాద్, డిసెంబర్ 27:గత పదేళ్లుగా ప్రభుత్వం ప్రజలకు ఎంత దూరంగా ఉందో ప్రజావాణి చూస్తే అర్థమవుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తు పత్రాన్ని బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు ఆవిష్కరించారు. లోగోను కూడా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి, పొంగులేటి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, ప్రజా పాలన పేరిట విడుదల చేసిన ఈ దరఖాస్తు ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తాం. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తెలంగాణ ప్రజలకు ఇచ్చింది. ప్రజలకు పదేళ్లుగా ప్రభుత్వం అందుబాటులో లేదు. ప్రజావాణికి వస్తున్న స్పందనే ఆ విషయం చెబుతోంది.

ప్రజావాణిలో అన్ని సమస్యల్ని పరిష్కరిస్తాం. ప్రజలను ప్రభుత్వం వద్దకు రప్పించడం కాదు.. ప్రభుత్వమే ప్రజల వద్దకు తీసుకెళ్లమే ప్రజా పాలన ఉద్దేశం. రేపటి నుంచి జనవరి ఆరో తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందిస్తాం. నిస్సహాయులకు సహాయం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వమే మీ దగ్గరకు వస్తుంది అని ప్రజలను ఉద్దేశించి చెప్పారు. ప్రభుత్వం, అధికారులకు దగ్గరైనప్పుడు సమస్యలు పరిష్కారం అవుతాయి.

గ్రామసభల్లో దరఖాస్తు పత్రాలు అందుబాటులో ఉంటాయి. అర్హులైన ప్రతీ ఒక్కరికి గ్యారంటీలను అందిస్తాం. మారుమూల పల్లెకూ సంక్షేమ పథకాలు అందాలన్నదే మా లక్ష్యం. ప్రభుత్వమే మీ దగ్గరకు వస్తుంది. ప్రతీ మండలంలో రెండు గ్రూపులు ఏర్పాటు చేస్తాం. మహిళలకు, పురుషులకు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఒక గ్రూపునకు ఎండీఓ, మరో గ్రూప్‌నకు ఎంఆర్‌ఓ బాధ్యత వహిస్తారు. ఎవరి కోసం ఎదురు చూడకండి.. ఎవరి దగ్గరకు వెళ్లకండి అని స్పష్టం చేశారు.

నేటి నుంచే ప్రజా పాలన.. ప్రతి దరఖాస్తును స్వీకరించాలి : మంత్రులు జూపల్లి, దామోదర

మహబూబాబాద్, డిసెంబర్ 27:(నేటినిజం ప్రతినిధి): కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగమంతా సమాయాత్తం కావాలని మంత్రులు దామోదర రాజా నర్సింహ, జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనపై బుధవారం జిల్లా కేంద్రంలోని నవీకృత కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో ప్రజా పాలన, ఆరు గ్యారెంటీల అమలుపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికను రూపొందించిందని, వాటిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించి, దరఖాస్తులను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి ప్రాంతానికి సంబంధిత శాఖల అధికారులు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలగకుండా దరఖాస్తులు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

ప్రతి ఇంటికి వెళ్లి దరఖాస్తు తీసుకోవాలి. సోషల్ మీడియా, మీడియా, సినిమా థియేటర్లలో ప్రదర్శన, చాటింపు ద్వారా ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర మంత్రులను సన్మానించిన గద్వాల ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్, డిసెంబర్ 27: బుధవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిరంలో గురువారం రోజు నుండి జరగబోయే ప్రజా పాలన గురించి నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా ఇన్చార్జ్ దామోదర రాజ నర్సింహా, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎంపీ రాములు, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, హాజరయ్యారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ , ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహకు మరియు ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎం.పీ రాములు, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

కాంచీపురంలో ఎన్‌కౌంటర్.. ఇద్దరు రౌడీషీటర్లు హతం

చెన్నై, డిసెంబర్ 27: తమిళనాడులోకి కాంచీపురంలో ఇద్దరు రౌడీ షీటర్లను ఎన్‌కౌంటర్ చేశారు పోలీసులు. దీంతో, ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కాగా, నిందితులు పోలీసులపై దాడికి యత్నించగా కారణంగానే ఎన్‌కౌంటర్ జరిగిందని అధికారులు చెబుతున్నారు.

వివరాల ప్రకారరం.. చెన్నైలోని కాంచీపురంలో బుధవారం తెల్లవారుజామున ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు రౌడీలను కాంచీపురం పోలీసులు కాల్చి చంపారు. కాంచీపురం రైల్వే బ్రిడ్జి సమీపంలో పోలీసు సిబ్బందిపై దాడి చేయడంతో వారు ఎదురు కాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో రఘువరన్ , కరుప్పు హసన్ మరణించారు. కాగా, మరో రౌడీ షీటర్ ప్రభ హత్య కేసులో వీద్దరిని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నించిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

గ్రామాల్లో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే

హైదరాబాద్, డిసెంబర్ 27:అర్హులైన వారందరూ కేంద్ర పథకాలను వినియోగించుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రం ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం ఏయే కార్యక్రమాలు చేస్తోంది? ఏయే పథకాలను అమలు చేస్తున్నారనే విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' పేరుతో ప్రచార రథాలు ఊరూరా తిరుగుతున్నాయన్నారు.

ఈ యాత్ర సందర్భంగా వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. అర్హులైన వారంతా ఆయా అధికారు లకు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా చింతకుంట లో నిర్వహించిన కార్యక్రమానికి బండి సంజయ్ విచ్చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన ఉందా.. లేదా.. లబ్దిదారులున్నారా.. లేరా.. ఏయే అభివృద్ధి పనులు చేస్తున్నారనే అం శాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్, జీరో అకౌంట్, సుకన్య సమృద్ధి యోజన, ముద్ర రుణాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగించారు.

అయినా రైతుకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం రావడం లేదన్నారు. అందుకే కొత్త టెక్నాలజీతో వ్యవసాయం చేసి పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవడమే కాకుండా పంట దిగుబడి ఎట్లా పెంచుకునేందుకు కేంద్రం అనేక కార్యక్రమాలు చేస్తోందని, డ్రోన్లను ఉపయోగించి ఎరువులు చల్లి పెట్టుబడి వ్యయాన్ని ఎట్లా తగ్గించుకోవచ్చో చెబుతోం దన్నారు. మీరు చేయాల్సిందల్లా వీటిపై ప్రజలకు అవగాహన కల్పించడమేనని, అందుకోసం రూపొందించిన కార్యక్రమమే ఈ వికసిత భారత్ సంకల్ప యాత్ర అని తెలిపారు. ఇక్కడున్న యూత్ కు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు కేంద్రం ఎన్నో స్కిల్డ్ డెవెలప్ కార్యక్రమాలను అమలు చేస్తోందని, టెక్నాలజీలో దూసుకుపోతున్న యువతలో ఎవరైనా సొంతంగా స్టార్టప్ కంపెనీలు పెట్టుకోవాలనుకుంటే కేంద్రం ప్రోత్సహిస్తోందని, యువతకు వాటిపై అవగాహన కల్పించాలన్నారు.

అట్లాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల్ యోజన, ఆయు ష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, మాతృ వందన స్కీం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వంటి పథకాలకు సంబంధించి అర్హులుగా ఉండి.. ఇప్పటివరకు నమోదు చేసుకోని.. వాటి ద్వారా లబ్ది పొందని వారికి ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకో వాలని ఇక్కడున్న అధికారులందరినీ కోరుతు న్నానని తెలిపారు. మాతృ వందన స్కీం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లాంటి కేంద్ర పథకాల గురించి ప్రతి ఒక్కరికీ అవగా హన కలిగి ఉండాలన్నారు. అందుకోసం ప్రత్యేకంగా రథాలను, ప్రచార సామాగ్రిని కేంద్రం మీకు పంపించి ందని, ఎల్ఈడీ రథాలు ఊరూరా తిరుగుతూ పోస్టర్లు, కరపత్రాల ద్వారా కేంద్ర పథకాలను ఇంటింటికీ తెలపాలన్నారు.కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అంతిమ లక్ష్యం ఒక్కటేనని, అట్టడుగున ఉన్న ప్రతి పేదవాడికి సైతం ప్రభుత్వ ఫలాలు అందాలన్నారు. మారుమూ లన ఉన్న గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలన్నారు. తద్వారా భారత్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్ది విశ్వగురుగా మార్చాలన్నదే మోదీ లక్ష్యమన్నారు.

సాంస్కృతిక రంగం గమ్యం ఎటు?

ఏ జాతి వునికి కానీ చిరునామా కానీ ఆ జాతి సంస్కృతిపై ఆధారపడి ఉంటుంది. సంస్కృతి భాష సాహిత్యం కళలు ఆచారవ్యవహారాలు సమన్వయము. దేశంలోనే కాదు రష్యా, ఫ్రాన్స్ వంటి ప్రపంచ దేశాలలో కూడా విప్లవాలకు ఉద్యమాలకు సాహిత్య సాంస్కృతిక రంగం ప్రధాన భూమిక పోషించింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఆంధ్ర ప్రాంతంలో బ్రిటిష్ వారిపై తిరుగు బాటుకు కానీ సాహిత్యం కళలు మాధ్యమాలు గా ప్రజలను చైతన్య వంతులను చేసేటందుకు ఉపయోగ పడ్డాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అట పాటల ప్రాముఖ్యం నేటి తరాలకు తెలియంది కాదు. 2014 రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఉద్యమ స్ఫూర్తి కల సాహిత్యం కళలు ఏ దిశ గా పయనించాయి.తమ కవితా శక్తితో పురక లెత్తించిన సాహితీకారులు రాబోయే కాలం లో కేవలం వొక మాన్యుమెంట్‌గా పలు ఆరోపణలు నేడు ఎదుర్కొంటున్న ప్రాజెక్ట్‌ను దాని రూప కర్తను కీర్తించగ ఆ స్తుతులు గ్రంథ రూపంలో వెలువరించి తమను పదవుల్లో కూర్చోబెట్టిన అధినేతకు సలామ్ చేయటం సాంస్కృతిక శాఖ అకాడెమి ల సాంస్కృతిక విధానంగా మారింది. సాంస్కృతిక శాఖ అధికారికి సాహిత్యం కళల పట్ల అవగాహన ప్రతిభ వున్నా ఏలిన వారి కనుసన్నల్లో పని చేస్తూ తమ స్థానాన్ని పదిల పరచుకొంటూ వచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లో జరుపుకునే బతుకమ్మ వేడుకను ప్రభుత్వ పండుగగా గుర్తించి ప్రకృతితో ముడి పడిన ఆ పండుగ ను నగరంలో కాగిత పూల కృత్రిమత్వం చాటున ఆర్థిక ప్రయోజనాలు పై వారికి వున్నాయని దీనికి సాంస్కృతిక శాఖ అధికారుల మేధ వున్నదని అందరూ చెప్పుకొనే రహస్యం.

గ్రామాల్లో పేద పిల్లలు పొలం పక్క పెరిగే పిచ్చి పూలతో బతుకమ్మ పండుగ జరుపుకునే నేపథ్యంలో అధికార పండుగగా చేసే కోలాహలం మాటున ఆర్థిక ప్రయోజనాలు ముడి పడి వుందని పలువురు గ్రామాలలో అనుకునే మాట.

ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే బతుకమ్మ బోనాలు గ్రామాలలో ఆర్థిక సహకారం అందించి సంప్రదాయం పరిరక్షిం చాలి. తెలంగాణ దేశంలో వొక రాష్ట్రం అన్న భావన కన్నా అధినేత అవసరం వున్నప్పుడు అల్లా తెలంగాణ ప్రాంతీయ భావాన్ని రగిలించే రీతిలోనే సాంస్కృతిక సారథులు ప్రభుత్వ వేదికలు పార్టీ వేదికలపై అదే అవసరం లేకున్నా అదే విధానాన్ని రగిలించటం లో రాటు తేలారు.

ఒకప్పుడు గ్రామాల్లో కళాబృందాల కృషి అమోఘం.. ఇప్పుడు?

గతంలో సమాచార శాఖ నిర్వహణ లో కళాకారుల బృందాలు గ్రామాల్లో పలు రుగ్మతలు మూఢ నమ్మకాలు పారద్రోలేటందుకు గ్రామ ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇచ్చే వారు.అప్పటి కళా బృందాలతో పోల్చుకుంటే ఇప్పటి కళా సారథులు ఎవరి ప్రచార సాధనలో తెలుస్తుంది.భాషా సాంస్కృతిక శాఖ తీరు తెన్నులపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాంస్కృతిక శాఖ అధికారి తెలంగాణ శ్వాసగా అదీ కేవలం తెలంగాణ అంటే టీఆర్ఎస్ అన్న భావన తో వ్యవహరిస్తారని అందువల్లనే పెద్దల ఆశీస్సులతో ఇంత కాలంగా ఆ పదవిలో కొనసాగుతున్నారు అన్న మాట ప్రచారంలో వుంది.

దేశంలో కేంద్ర సహకారంతో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ పేరిట నిర్మింపబడిన ఆడిటోరియంలలో హైదరాబాద్ లోనీ రవీంద్రభారతి వొకటి.కాగా అట్టి ప్రతిష్టాత్మక వేదిక పై అత్యుత్తమ కళా ప్రదర్శనలు జరుగవలసి వుండగా సన్మానాలు సత్కారాలు జరిపే సంస్థలకు ఉచితంగా ఇవ్వటంతో రవీంద్ర భారతి స్వయం పోషకత్వానికి గండి పడింది. ఆయనపై వారి వొత్తిడికి వోగ్గి తన పదవిని కాపాడుకుంటున్నారు అని పలు సాంస్కృతిక సంస్థల ప్రముఖుల అవేదన. ఇటీవల ప్రముఖ చరిత్ర పరిశోధకుడు డాక్టర్ జయధీర్ తిరుమలరావు వొక దినపత్రికలో కొత్త ప్రభుత్వానికి ప్రేమ లేఖ వ్యాసంలో తన అవేదన వెలిబుచ్చారు.

తెలంగాణ సాహితీకారులు కవులకు గౌరవిస్తామని దాశరథి కాళోజీ జయంతులు అధికారికంగా ప్రకటించి నా ముఖ్య మంత్రి వొకటి రెండు జయంతులు లోనే పాల్గొన్నారు తదుపరి అన్ని మొక్కుబడికి మాత్రమే అన్న మాట ప్రచారం లో వుంది. సంస్కృతిక శాఖ నియంత్రణలో వున్న సంగీత నృత్య కళాశాలల పరిస్థితిపై పలు ఆరోపణలు వినవస్తున్నాయి.భాష సాహిత్యం కళలు పరిరక్షణ కోసం ఏర్పడిన అధికార భాషా సంఘం, సాహిత్య అకాడెమీ సంగీత నాటక అకాడమీలు పేరుకే సంఘాలు అకాడమీలు. అక్కడ ఒక్కరే.గత సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్ర సాంస్కృతిక విధానం(కల్చరల్ పాలసీ) పై ఆలోచన జరిగింది.

ప్రత్యేక శాఖగా గుర్తిస్తేనే ప్రయోజనం!

రాష్ట్రం విడిపడినా సాంస్కృతిక విధానం అవసరం కదా.కానీ సాంస్కృతిక శాఖను ప్రత్యేక ప్రతిపత్తి గల శాఖ గా కాకగత ప్రభుత్వం వలెనే అబ్కారీ శాఖతో కలపటం ఏమిటో అర్థం కాదు.సాంస్కృతిక రంగం ప్రాధాన్యత గుర్తించని ప్రభుత్వాలు సమాజంలో రుగ్మతలను ఎలా నివారిస్తాయి.

గతంలో ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు పద్మ విభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ మాట్లాడుతూ దిన పత్రికలు లో సంగీత నృత్య సాహిత్య ఇతర కళా ప్రక్రియలు వార్తలు ప్రముఖ స్థానం లో ప్రచురితమైనప్పుడు ఆ సమాజం ఆరోగ్యం కరంగా ఆ ప్రభుత్వం ఉత్తమ పాలన అందజేస్తోంది అనేందుకు ఉదాహరణ అన్నారు.

ఎంతో ఉన్నత ఆశయం తో అప్పటి ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు తెలుగు విశ్వవిద్యాలయం కళల బోధన పరిశోధన అధ్యయనం లక్ష్యాలు గా ఏర్పాటు చేయగా గత కొన్ని సంవత్సరాలుగా సాంస్కృతిక సంస్థలతో పోటీగా అవార్డ్స్ పురస్కార ప్రదానం చేస్తోంది. అక్కడ నుంచి డాక్టరేట్ పొందిన వారికంటే అవార్డ్స్ rewards అందుకొన్న వారే ఎక్కువ అంటంలో అతిశయోక్తి లేదేమో..

కవులలో దళితకవి అగ్రకుల కవి వుంటారా?

కొసమెరుపు గా వొక సంగతి ఇటీవల జరిగిన శాసన మండలి సమావేశం లో వొక ఉద్యమ కవి ముఖ్య మంత్రి శాసన సభలో అందెశ్రీ రాసిన కవితను చదివిన విషయం ప్రస్తావిస్తూ ముఖ్య మంత్రి ఆ కవిత చదవటం సంస్కర వంతం ఃగా లేదని దళిత కవి కవితే చదవాలి అను కొంటే మరో కవితను ఉదహరించారు. కవులలో దళిత కవి అగ్రకుల కవి వుంటారా అని ప్రశ్న కాగా మండలిలో ఓ కవి కుల ప్రస్తావన చేయ వచ్చా.. విశాల దృక్పథంతో ఉండాల్సిన కవులు కళా కారులు ప్రాంత కుల భావాల తో కుదించు కొనే పరిస్థితి ఎందుకు వచ్చింది.. ఆలోచించాలి. చివరగా ప్రజలు మార్పు కోరుకున్నట్లు గానే స్వేచ్ఛ ను శ్వాసగా భావించే కళాకారులు కవులు రాబోయే మంచి మార్పు కోసం ఎదురు చూస్తున్నారు

–రాయప్రోలు వెంకటరమణ
సెల్: 8142204220

వైభవంగా మహాగణపతి హోమం.. పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు

కరీంనగర్, డిసెంబర్ 27:అయ్య ప్ప దీక్షాపరుల భజనల మధ్య పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో మహా గణపతి హోమ ం అత్యంత వైభవంగా నిర్వ హిం చారు. బుధవారం తెల్లవారు జామునుండే ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన మహా గణపతి హోమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ ఆది గణ పతి ఆశీస్సులతో పెద్ద పల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతో షాలతో ఉండాలని ప్రార్థించాన న్నారు. అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అంది స్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎ త్తున అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

అమెరికాలో రోడ్డు ప్రమాదం.. ఐదుగురు తెలుగు వారు మృతి

హైదరాబాద్, డిసెంబర్ 27: అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అమలా పురం ప్రాంతానికి చెందిన ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు. ఈ ఐదుగురు ఒకే కుటుంబానికి చెందిన వారని అమెరికా పోలీసులు తేల్చారు. టెక్సాస్ హైవేలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.మృతులను ముమ్మిడివ రం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ బంధు వులుగా గుర్తించారు. పొన్నాడ నాగేశ్వర్ రావు, భార్య సీతామహాలక్ష్మి, కుమార్తె నవీన గంగ, మనుమడు, మనుమరాలు తీవ్ర గాయాలయ్యాయి.

Ministry of Culture
Government of India

సాహిత్య అకాడెమీ
తెలంగాణా ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ
సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

గ్రంథావిష్కరణ సభ

శుక్రవారం, 29 డిసెంబర్ 2023, సా. 6.00 గంటలు
రవీంద్రభారతి సమావేశమందిరం,
కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణా - 500 004

కార్యక్రమం

స్వాగతోపన్యాసం : సి. మృణాళిని
జస్టిస్, తెలుగు సలహామండలి, సాహిత్య అకాడెమీ
ముఖ్య అతిథి : పి. ఎస్. గోపాలకృష్ణ
ఆకాశవాణి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్)
గౌరవ అతిథి : మామిడి హరికృష్ణ
సంచాలకులు, భాషా, సాంస్కృతిక శాఖ, తెలంగాణా ప్రభుత్వం
పత్రికలు : నందిని సిధారెడ్డి
ఆకాశం నా పేరు (తెలుగు)
ఖదీర్ బాబు
అపరిచితుని (తెలుగు)
అనంత్ చింతలపల్లి
బిడ్డింగ్ ఎ టెర్రీ ఆఫ్ బి రిచర్ ఆఫ్ ఎగ్జిస్టెన్షియలిజమ్ (ఆంగ్లం)
ప్రసేన్
తాకట్టులో రఘునాథ్ (తెలుగు)
సన్నపు కిలారి
మధుర రామకృష్ణశాస్త్రి (తెలుగు)
వందన సమర్పణ : నాళేశ్వరం శంకరం
తెలుగు సలహామండలి సభ్యులు, సాహిత్య అకాడెమీ

అందరూ ఆహ్వానితులే

నేటి కందం- నేటికి అందం

కాపాడగ మన ఉనికిని-
వ్యాపింపగ జేయగ మన పాటవ మెల్లన్
దీపించెడిగతి కాంగ్రెసు
స్థాపింపంబడెను నేటి చక్కటి వేళన్
(28-12-1885 కాంగ్రెస్ స్థాపింపబడిన రోజు)

–రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం
సాహితీ కెరటాలు
website:www.netinijam.com
website: www.netinijam.com

బుడ్డ పర్కలు

నానీలు నానీ నానీ
ఉబ్బినయి
నాయిన గోపి
తబ్బిబ్బయితండు.

రైతు రైఫిలై
నిజం మీద
పోరాడి నేల యిది
వారసత్వం నడుస్తాంది.

నాగలి పట్టరాదు
కోండ్ర దున్నరాదు
రైతు బాంధవుడని
పటాటోపం!

-అన్నవరం దేవేందర్
9440763479

ఘంటారవం

మనిషిగా బతికితే
చాలంటావా?
మదిలో మానవత్వం
వద్దంటావా?

ఇతరులను ఇబ్బందులుపెట్టి
నిద్రిస్తున్నావా?
నిద్రకు దూరమైనవారి బాధల్ని
మరుస్తున్నావా?

వయసు మీరాక
బతుకు బారమే
ఏకాకి జీవనం
నరకానికి మార్గమే

ప్రకృతి ధర్మం
పాటించకపోతే ఎలా?
నవమాసాలు నిరీక్షించాకే
నవోదయం కాదా

మాటిమాటికి
ముఖం తుడుస్తున్నావా
అంతరంగ కల్లోలాన్ని
ఆవిష్కరిస్తున్నావా.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

ప్రభువా ! వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు !

-డా॥ కత్తి పద్మారావు 9849741695

మంచు పచ్చిక బయళ్లపై ముత్యాలు జల్లుతూ వెళుతుంది
ఆ పచ్చికపై తెల్ల పావురం వర్ణాంతరాన్ని గానం చేస్తుంది
దృశ్యా దృశ్యాలుగా జీవితమే రంగుల మయమౌతుంది కదా!
నిజమే! ఆ చర్చిలో కేరల్స్
సాంగ్‌లో కూడా ఏదో మత్తు కలిగించే బీట్ వినపడుతుంది.

దేదీప్యమానమైన వెలుగుల్లో
చీకటి దోబూచులాడుతుంది
ఆ పుట్టుకలో గొల్లలు పాడిన గీతాలు
ఇప్పుడు వినిపించడం లేదు
జ్ఞానులు తెచ్చిన సాంబ్రాణి
సౌగంధ్యం కూడా ఇప్పుడు రావడం లేదు
ఏవో కొత్త అత్తరులతో
ఆల్టర్ గుభాళింపు
ఆ వేలాడుతున్న చిత్రంలోని సజీవత వీరి చిత్తంలో లేదు
ఆహార్యం, ఆభరణాలు మెరుస్తున్నాయి
ఏ ముఖాన్నీ ఎవరూ
గుర్తించడం లేదు
మై పూతలతో ఎవరో మెప్పుల కోసం ఆరాటపడుతున్నారు
ఆ చంటి బిడ్డని
అమ్మమ్మ ఒడిలో పడేసి
ఆ వనిత చర్చిలో
పాటల బృందంలో నిలబడింది
ఆ బిడ్డ కేకలేసి ఏడుస్తుంది
ఆ అమ్మమ్మ పసిబిడ్డను బుజ్జగించలేకపోయింది
పాత కుర్చీలకు, వృద్ధులకు
వీరి ఇళ్లల్లో తేడా ఏముంది?
ఆ మందిరానికి కూసింత దూరంలో
వృద్ధాశ్రమం ఉంది
దమ్ ఫలావుల సామూహిక భోజనాలతో ఆ ప్రాంగణం
సంబరంగా ఉంది
భక్తులు సమూహాలు సమూహాలుగా విడిపోయారు!
స్వీయ మందిరాలు
నిర్మించుకున్నారు!
ఆ నిరాడంబరుని
పేర పండుగలు చేసుకుంటున్నారు!
ఆ గుడిసెలో ఒక భక్తురాలు
మోకాళ్ళ మీద ప్రార్థన చేస్తుంది
ప్రభువా! మమ్ములను క్షమించు!
మా బిడ్డల్ని అదుపులో పెంచలేకపోతున్నాము
మీకు రోజూ వీళ్లు శిలువ వేస్తున్నారు
మీ రక్తపు ధారలతో భూమి తడిసిపోతుంది
విందులు, వినోదాలు, సుఖప్రదాలు అనుకుంటున్నారు
అత్యాదంబరాలతో నిన్ను కొలుస్తూ
నీ ప్రార్థననే మార్చేశారు
స్వీయ స్వార్థం కోసం నిన్ను వాడుకుంటున్నారు
బ్రాహ్మణ వర్గ వాదాన్ని వీరు రోజూ మోస్తున్నారు
స్వీయ కోరికలతో
"నాకు ఇల్లు ఇచ్చావు"! "ఉద్యోగమిచ్చావు"!
"కారు ఇచ్చావు"!
"బంగారు నగలు ఇచ్చావు"! అని
"ఇంకా నాకు సంపదనివ్వు"! అంటూ నిన్ను కొనియాడుతున్నారు
నీ ఒంటి మీద
వస్త్రాలను కూడా పంచి
మరణించిన త్యాగధనుడవు నీవు
వీరు మోయలేనన్ని కోర్కెలతో
రోజూ ముళ్ళ కిరీటాన్ని ధరిస్తున్నారు
సామాజిక సేవను మరిచారు
కులానికో మందిరం
వాక్యానికో డినామినేషన్
పెట్టుకున్నారు
మీపై వ్యాపారం చేస్తున్నారు
అభిశక్తుడా !
మీ పరిశుద్ధ గ్రంథాన్ని బోధించే బోధకులు కూడా
అన్నిద్రవాలూ స్వీకరిస్తున్నారు
మీ పేరున బంగారు శిలువను
ధరించి మిమ్ము అపహాస్యం చేస్తున్నారు
ఎర్ర తివాచీల మీద నడుస్తూ
పెట్టుబడిదారులకు బానిసలౌతున్నారు ప్రభువా !
మిమ్ము, మీ పుట్టిన దినాన్ని గూర్చి ప్రార్థిస్తున్నాను
మీ ప్రేమవనంలో పూలు వాడిపోయాయి
ఆ యువతి మిమ్ము నుతిస్తూ
జుట్టు కనులమీదకు వాల్చింది
ఆ పాటలో తనకు తాను మైమరచి గానం చేస్తుంది
ఆ సెమీ క్రిస్మస్‌లో మీకు నిరంతరం
శీలలుగొడ్తున్న హిందూమతోన్మాదులను ఆహ్వానిస్తున్నారు
మిమ్ము తాకట్టు పెడుతున్నారు
మీ పేరున ధనానికి
మిమ్మల్నే అమ్ముకుంటున్నారు
ప్రభువా! మిమ్ము
ఇండియాకు తీసుకు వచ్చిన థామస్‌కి కూడా క్షమాపణలు
చెబుతున్నాను
మీ మందిరంలో
ఆనాడు వ్యాపారం చేస్తున్న వారిని మీరు కొరడాతో కొట్టారు
మళ్లీ ఈనాడు మీరు కొరడా ఝుళిపించాల్సిన సమయం వచ్చింది
మీ పేరున విద్యను పొందాం
ఇప్పుడు సుఖాలకు బానిసలుగా
వినోదాలకు బానిసలుగా
ధనానికి బానిసలుగా
మా సంతానం మారుతుంది
అందుకే ప్రభువా!
మాలో జ్ఞాన జ్యోతులు వెలిగించు
మమ్ములను త్యాగమూర్తులుగా మార్చు
"ప్రభువా! వీరు ఏమి చేయుచున్నారో వీరికి తెలియదు"
అని మీరన్నారు..అది ఈనాటికీ సత్యమే!

బడుగు, బలహీనవర్గాల ప్రజల జీవన చిత్రాలకు ప్రతిరూపంగా 'ప్రతిఫలం'

-ఆదాయపు పన్ను శాఖ పూర్వ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఎం. నరసింహప్ప

బడుగు, బలహీనవర్గాల ప్రజల జీవన చిత్రాలకు ప్రతిరూపంగా 'ప్రతిఫలం' నిలుస్తుందని ఆదాయపు పన్ను శాఖ పూర్వ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్ ఎం. నరసింహప్ప అన్నారు. విమలసాహితి సమితి ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత, కవి, కథకులు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ రచించిన 'ప్రతిఫలం కథా సంపుటి ఆవిష్కరణ సభ ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుప్రసిద్ధ కవి, విమర్శకులు, కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగింది. నిర్వాహక సంస్థ అధినేత ప్రముఖ కవి డా॥ జెల్ది విద్యాధరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవియిత్రి డాక్టర్ విజయలక్ష్మి పండిట్, ప్రపంచ తొలి గీతావధాని డాక్టర్ మోహన్‌రావు, ప్రముఖ పాత్రికేయులు వైఎస్ఆర్ శర్మ, గాయని పద్మశ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలో వైఎస్ఆర్ శర్మ, బిక్కి కృష్ణ, జస్టిస్ చంద్రకుమార్, డా॥జెల్ది విద్యాధరరావు, డా॥ విజయలక్ష్మి పండిట్, డా॥రాజావాసిరెడ్డి మల్లీశ్వరి తదితరులు.

ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దూరి వెంకటదాసు నిర్వహణలో కవి సమ్మేళనం కార్యక్రమం జరిగింది. నరసింహప్ప మాట్లాడుతూ సమాజంలోని అనేక సమస్యలకు స్పందించి ఒక న్యాయమూర్తిగా తను స్వీయ అనుభవంతో జస్టిస్ చంద్రకుమార్ పుస్తకాన్ని రూపొందించారన్నారు. తెలుగు సాహిత్యంలో ఎందరో కథలు రాస్తున్నప్పటికీ స్వీయ అనుభవంతో ఆయన రాసిన కథలలో జీవం ఉట్టిపడుతుంది అన్నారు. ప్రముఖ భాషావేత్త, గజల్ క్వీన్, రాజావాసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజవాసిరెడ్డి మల్లీశ్వరి మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ప్రజల జీవన చిత్రాలకు ఈ పుస్తకం నిలుస్తుందని అన్నారు. కథ మనస్సును తట్టాలి. ఉద్వేగం ఉంటే మంచి కథలు రాయగలుగుతారన్నారు. జ్ఞానాన్ని ఇవ్వడం, పంచతంత్ర కథలు, మనషుల మనస్థత్వాలు, స్వభావ లక్షణాల ద్వారా చెప్పడం జరుగుతుందన్నారు. ప్రతిఫలం కథా సంపుటి ఎంతో గొప్పగా ఉంది. సమాజం పట్ల రచయిత హితకాంక్ష, ఉండడంవల్లే పుస్తక రూపంలో దాల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

సోమవారం రవీంద్రభారతి మినీ హాల్, మొదటి అంతస్తులో దాసరి మోహన్ రచించిన "వెంకటయ్య బావి" నవల ఆవిష్కరణలో కందుకూరి శ్రీరాములు, నందిని సిధారెడ్డి, రూప్‌కుమార్ డబ్బీకార్, కాంచనపల్లి గోవర్ధనరాజు, డా॥నాళేశ్వరం శంకరం, పొత్తూరి సుబ్బారావు, వర్ధుల శివకుమార్, రమాదేవి కులకర్ణి, బెల్లంకొండ సంపత్‌కుమార్ తదితరులు.

మానసికాందోళనలను దూరం చేసేది సాహిత్యమే

-బైస దేవదాసు

సాహిత్యపఠనం మనిషిలోని మానసికాందోళనలను దూరం చేస్తుందని నేటినిజం పత్రిక సంపాదకులు బైస దేవదాసు అన్నారు. ఆదివారం మధ్యాహ్నం అక్షరయాన్ నూతన కార్యాలయంలో డా॥ ఆలూరి విజయలక్ష్మి రచించిన "అంతర్ముఖం" కథా సంపుటిని ఆవిష్కరించి మాట్లాడుతూ జీవితంలో కష్ట సుఖాలు ఒక భాగమని, కష్టాల్లో ఆందోళనం చెందడం మామూలేనని అటువంటి పరిస్థితుల్లో సాహిత్యపఠనం వల్ల మానసిక ప్రశాంతత పొందగలమని అన్నారు. కథలు చదవడం వల్ల మనుషుల మనస్తత్వాలు తెలుస్తాయని, మనం ఎలా మసలుకోవాలో నేర్చుకోగలుగుతామని అన్నారు. అంతర్ముఖంలోని పదమూడు కథలు ఏ కథకు ఆ కథ గొప్పగా వుందని, వైద్యవృత్తిలో తాను ఎదుర్కొన్న సంఘటనలు, వాస్తవ పరిస్థితులను కళ్ళకు కట్టినట్టు కథల్లో వివరించారని అన్నారు. సామాజిక అంశాలతో రాసిన కథ ఆలోచింపజేస్తుందని అలాంటి కథలే ఆదరణ పొందుతాయని అన్నారు. ఈ పుస్తకంలోని ఒక్కో కథను ఒక్కో రచయిత్రి సమాక్షిస్తూ ఆ కథలోని ఏదో ఒక పాత్రలో తమను తాము చూసుకున్నామని చెప్పడం విజయలక్ష్మిగారు రాసిన కథల గొప్పదనం తెలుస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఆరు కథా సంపుటులు, నాల్గు నవలలు, ఏడు అనువాదాలతో పాటు నాల్గు హెల్త్ ఎడ్యుకేషన్ పుస్తకాలు వెలువరించి వైద్యవృత్తిలో రాణిస్తూ, సామాజిక సేవచేస్తున్న డా॥ విజయలక్ష్మిని అభినందించారు. పది మందితో ప్రారంభమైన అక్షరయాన్ పదిహేను వందల సభ్యులతో సాహిత్య కృషి, సామాజిక సేవ చేస్తున్నందులకు అక్షరయాన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఐనంపూడి శ్రీలక్ష్మిని సంస్థ కార్యవర్గాన్ని అభినందించారు.

'అంతర్ముఖం' ఆవిష్కరణలో ఐనంపూడి శ్రీలక్ష్మి, సుధాశేఖర్, డా॥ సరళాదేవి, బైస దేవదాసు, డా॥ విజయలక్ష్మి, లలిత

సమాజ హితాన్ని కాంక్షించడమే సాహితీవేత్తల ముఖ్య లక్ష్యం అవుతుందని, మంచి కథల ద్వారా సమాజానికి తన వంతు సేవ అందిస్తున్నానని రచయిత్రి డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి తన అనుభవాలని పంచుకున్నారు. 80 ఏళ్ల వయసులోనూ ఇంకా రాయాలన్న తపన తనలో ఉందని త్వరలో మరిన్ని పుస్తకాలు సమాజంలోని అన్ని వర్గాల మహిళలకు ఉపయోగపడేలా తీసుకురానున్నానని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఆలూరి విజయలక్ష్మి రాసిన "అంతర్ముఖం " కథా సంపుటిలోని కథలపై ప్రముఖ రచయిత్రిలు పిఎస్ఎమ్ లక్ష్మి, అడవి అన్నపూర్ణ, అమీనా కలందర్, ఓరుగంటి సరస్వతి, శ్రీసుధా, నళిని, ఉమాదేవి తదితరులు తాము రాసిన సమీక్షలను సభలో వినిపించారు.

డా॥ఆలూరివిజయలక్ష్మికి జ్ఞాపికను అందజేస్తున్న బైస దేవదాసు

ఉదయం జరిగిన సదస్సులో అక్షరయాన్ రచయిత్రుల కోసం ప్రత్యేకంగా ప్రముఖ సైక్రియాటిస్ట్ తెన్నేటి చంద్రహాస్ గారు నిర్వహించిన మోటివేషనల్ స్పీచ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ గారు ముఖ్య అతిథిగా పాల్గొనగా అక్షరయాన్ వ్యవస్థాపకులు అయినంపూడి శ్రీలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అక్షరయాన్ అధ్యక్షురాలు సుధా శేఖర్, ప్రధాన కార్యదర్శి విజ్ఞైక, సంయుక్త కార్యదర్శి యశోద, సభ్యులు సరోజినీ దేవి, మల్లీశ్వరి, సరస్వతి, ఆనంద్, లలిత , భవాని, రోహిణి, సీనియర్ జర్నలిస్టు వీణా దాస్ స్వాతి శ్రీపాద, లీల, శ్రీ చందన, మహిళా రచయిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్, తెన్నేటి చంద్రహాస్‌గార్లను సత్కరిస్తున్న శ్రీలక్ష్మి తదితరులు.

అతిథులకు అభినందన సత్కారం..

సునందామృతం

గేహే శూర న్యాయము

గేహ అంటే ఇల్లు.గేహే అంటే ఇంట్లో. శూర అంటే వీరుడు.మరి గేహే శూరుడు అంటే అర్థం ఏమిటో చూద్దాం. ఉత్త బెదురు గొడ్డు.అధీరుడు.ఇంట్లో కూర్చుని డంబాలు పలికే వాడు. తన గురించి గొప్పగా చెప్పుకునే వాడు. ఆచరణలో ఎందులో కొరగాని వాడని అర్థం.

ఇలాంటి వ్యక్తిని అతని ప్రగల్భాలను గేహే శూర న్యాయముతో పోలుస్తారు.ఒక విధంగా ఉత్తర కుమారుడి ప్రగల్భాలు, ప్రజ్ఞలు అని అనవచ్చు. ప్రగల్భాలు అంటే తెలుసు కదా! తనకు లేని సామర్థ్యాలను ఉన్నట్లు గొప్పగా చెప్పుకోవడం.

మహా భారతంలో ఉత్తర కుమారుడు అనే పాత్ర కనిపిస్తుంది. అతడు విరాట్ రాజు కుమారుడు.విరాట పర్వములో కౌరవులకు చెందిన సుశర్మ సేనలు దుర్యోధనుడు, భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు మొదలైన వీరులతో కలిసి విరాటుని పశు సంపదను ముట్టడించారు.×

అక్కడ ఉన్న విరాటుని కొద్ది పాటి సైన్యం కౌరవ సైన్యాన్ని ఎదిరించ లేకపోయింది.విరాటుని గవాధ్యక్షుడు వెంటనే నగరంలోకి వచ్చాడు.వీరులు ఎవ్వరూ ఆ సమయంలో లేరు. ఉత్తర కుమారుడు ఒక్కడే రాజ భవనంలో ఉన్నాడు.

అతని శౌర్య పరాక్రమాలను పొగడుతూ అవి చూపే సమయం ఆసన్నమైంది. వెంటనే బయలు దేరమని చెబుతాడు. అతడి పొగడ్తలతో ఉబ్బి తబ్బిబ్బై అర్జునుని తలపించేలా యుద్ధం చేసి ఆలమందలను విడిపిస్తానని అందుకు తనకు తగిన సారధి కావాలి అంటాడు.

అజ్ఞాత వాసంలో బృహన్నల రూపంలో ఉన్న అర్జునుని తీసుకుని వెళ్ళమని సైరంధ్రి(ద్రౌపది) చెబుతుంది.

యుద్ధానికి వెళ్ళి ప్రతాపం చూపించే సమయంలో బృహన్నల సారథ్యమా! అని మొదట కొంచెం అవమానంగా భావించినా,ఆ తర్వాత ఒప్పుకుంటాడు.

ఆ సమయంలో తన చెల్లెలు ఉత్తరకు ఆడుకునే బొమ్మలకు మరణించిన వీరులు ధరించిన వస్త్రాల అంచులు, రంగు రంగుల గుడ్డ ముక్కల్ని తీసుకుని వస్తానని డంబాలు పలుకుతాడు.

అలా బృహన్నలను తీసుకుని యుద్ధ భూమికి వెళతాడు.అక్కడ సముద్ర మంత కనిపించిన కౌరవుల సైన్యం చూసి భయపడి పోతాడు.×

వాళ్ళను జయించడం తన వల్లే కాదు, దేవతలకు కూడా సాధ్యం కాదని రథాన్ని వెనక్కి తిప్పమని అంటాడు. లేదంటే వాళ్ళ చేతిలో ఆహుతై పోతానని బృహన్నలతో చెబుతాడు.

ఆ విధంగా ముందు ప్రగల్భాలు పలికి వీరోచిత ప్రజ్ఞలు చేసి తర్వాత ఇలా నీరుకారి పోవడాన్ని ఉత్తర కుమార ప్రగల్భాలు, ప్రజ్ఞలు లేదా గేహే శూర న్యాయమని అంటారు.

దీనినే వేమన తన పద్యంలో "మేడిపండు చూడ మేలిమై యుండును/ పొట్ట విచ్చి జూడ పురుగులుండు/ పిరికివాని మదిని బింకమీలాగురా/ విశ్వధాభిరామ వినురవేమ!" అంటాడు.

మేడిపండు పైకి నిగనిగ లాడుతూ చక్కగా కనిపిస్తుంది. లోపల మాత్రం పురుగులు కనిపిస్తాయి.అలాగే పిరికి వాడు పైకి బింకాన్ని ప్రదర్శిస్తాడు కానీ లోపలంతా పిరికి తనమే.ఇలాంటి వాళ్ళు ఎందుకూ కొరగారు.వీరివల్ల ఏదీ సాధ్యం కాదు అని అర్థంతో ఈ న్యాయమును పోల్చవచ్చు.

-పురిమళ్ల సునంద
9441815722

కొత్త శీర్షిక ఈ వారం కొత్త కథ

త్వరలో 'నేటి నిజం' దిన పత్రికలో **'ఈ వారం కొత్త కథ'** శీర్షికను ప్రారంభిస్తున్నాము.

ఈ శీర్షికకు రచయితల నుండి కథలను ఆహ్వానిస్తున్నాం.

కథలు చేతిరాతలో నాలుగు పావుతావు పేజీలు మించకూడదు.

డిటిపిలో అయితే
రెండు పేజీలకు మించకూడదు.

ప్రియాంక ఫాంటులో డిటిపి చేయాలి.
ఓపెన్ ఫైలుతో పాటు
పిడిఎఫ్ ఫైలు కూడా పంపాలి.

ప్రచురించే ప్రతి కథకు విశాల సాహితి **300 రూపాయలు** పారితోషికాన్ని బహుమతిగా అందజేస్తుంది.

ఈ శీర్షికను నిర్వహించేందుకు
సుప్రసిద్ధ రచయిత
బి. ఎస్.రాములు గారు అంగీకరించారు.
-బైస దేవదాసు:సంపాదకులు

'నేటినిజం' దినపత్రిక, మాతృశ్రీ నిలయం
ఎస్.ఆర్.టి.169, జవహర్‌నగర్, హైదరాబాద్-500 020
email: netinizam2020@gmail.com

బడి పిల్లల మధ్య "బడే నా లోకం" పుస్తకావిష్కరణ

హైదరాబాద్, డిసెంబర్ 27:డా ॥ సమ్మెట విజయ రచించిన బాలల నవల **"బడే నా లోకం"** ఆవిష్కరణ విభిన్నం గా బడి పిల్లల సమక్షంలో జరిగింది. బడి , పిల్లలు, ఉపాధ్యాయులు నేపథ్యంలో రచించిన రచన కనుక బడిపిల్లలకు పుస్తకావిష్కరణ గురించిన అవగా హన కలిగించాలనే సంకల్పంతో పుస్తకావిష్కరణ బడిలో నిర్వహిం చానని సమ్మెట విజయ వివరించారు.

పుస్తకావిష్కరణ ముఖ్య అతిథిగా డా.వి.ఆర్.శర్మ గారు ప్రముఖ బాల సాహితీ వేత్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఆత్మీయ అతిథి గా శ్రీమతి సమ్మెట ఉమాదేవి , ప్రముఖ కథారచయిత్రి, బాల సాహితీ వేత్త, విశ్రాంత ఉపాధ్యాయిని, శ్రీ నిమ్మగడ్డ కార్తీక్, ఎడిటర్ తపస్వి మనోహరం పబ్లికే షన్స్, డా. ఎం విజయ కుమార్, గెజిటెడ్ హెడ్మాస్టర్, రైల్వే మిశ్ర మోన్నత పాఠశాల, శ్రీమతి వినోదా మేడం , గెజిటెడ్ హెడ్మిస్ట్రెస్, రైల్వే మిశ్రమోన్నత పాఠశాల హాజర య్యారు. పుస్తక పరిచయం పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు శ్రీ ఆకురాతి రామయ్య గారు చేసారు. పుస్తకం, అతిథులు, పిల్లల సమక్షంలో ఆవిష్కరణ జరిగింది. పుస్తకాన్ని తనకు పాఠశాలలో పిల్లల మధ్య గడిపిన జీవితానికి జ్ఞాపిక గా పిల్లలకు అంకితం ఇవ్వాలని నిర్ణయి ంచుకుని రచయిత్రి డా . సమ్మెట విజయ పుస్తకాన్ని బాలబాలికలకు అంకితం ఇచ్చారు. ప్రారంభోపన్యా సం చేసిన డా. ఎం విజయకుమార్ గారు మా బడిలో పనిచేస్తున్న విజయ నిరంతరం సాహితీ సేవ చేయడం మాకు తెలుసు. ఈ రోజు పిల్లలకు పుస్తకావిష్కరణ చూపిస్తూ మా అందరి మధ్య ఆవిష్కరణ జరుపుకోవాలని నిర్ణయించడం తెలుగు విభాగం ద్వారా చేసినందుకు విజయకు అభినందనలు. పాఠశాల తరపున శుభాభినందనలు అన్నారు. ముఖ్య అతిథి డా. వి. ఆర్ . శర్మ గారు మాట్లాడుతూ పుస్తకావిష్కరణ అంటే ఏమిటో చక్కగా వివరించారు. పాఠశాలలో ఆవిష్కరణ చేయడం అది పిల్లలకు అంకితం చేయడం చాలా ఆనందదాయకం. మాట్లాడటం, చదవడం , అవగాహన అనేవి కథలు, రచనల వల్ల వస్తాయి కనుక పుస్తకాలు చదవాలి అని సూచించారు. పిల్లలతో మేకమై పాటలు పాడారు

ఆత్మీయ అతిథి సమ్మెట ఉమాదేవి మాట్లాడుతూ సమ్మెట విజయ సాహితీ కృషిని వివరించారు. కుటుంబం, ఉద్యోగం, సాహిత్యం మూడింటిని సంభాలించుకుంటూ విజయ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. వివిధ ప్రక్రియలను గురించి వివరించి మంచి పుస్తకాలు చదవాలని సూచించారు. తన గాత్రంతో పాట పాడి అందరినీ అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కే వినోద్ కుమారి గారు మాట్లాడుతూ మా విజయలో సాహితీ పిపాస ఎప్పుడు చూస్తాం ఈరోజు ఈ కార్యక్రమం మా అందరి మధ్య చేసుకోవాలన్న కోరిక మాకు ఆనందమే. డాక్టర్ శ్రీనిజ మాట్లాడుతూ అత్తమ్మ డాక్టర్ సమ్మెట విజయ నిత్యం సాహిత్యంతో మమేకమై ఎంతో సేవ చేశారు అటు కుటుంబం ఇటు పాఠశాల వైపు సాహిత్యంతో అనేక రంగాలలో ఎప్పుడూ కష్టపడి కృషిచేసి ఈ దశకు చేరుకున్నారు మరెన్నో పుస్తకాలు రాయాలని తన అభిలాషని వ్యక్తం చేశారు. పుస్తకానికి ముందుమాట రాసి ప్రోత్సాహం అందించిన పత్తిపాక మోహన్ గారికి రచయిత్రి డా॥ సమ్మెట విజయ కృతజ్ఞతలు తెలియ జేశారు.

పుస్తకావిష్కరణలో విద్యార్థులతో అతిథులు.

అడవి ఆదుకుంది

కథ

అరుణోదయం, కొంత చీకట్లో కాస్త మంచు కురిసినట్టుంది. తెళ్ళారుతుంది. చకచకా స్నానం చేసి చిట్టి స్కూల్ కి రెడీ కావల్సిన సమయం అది. పక్క బట్టలు తీసి ఇల్లు ఊడ్చి తాను కూడా కాలేజీకి వెళ్లాల్సిన సమయం సరితది. పొద్దునే లేచి అన్నీ పనులు చేసుకుంటూ అన్నం కూరలు వండి ఉద్యోగంకి వెళ్లాల్సిన సమయం అరుణది.

× × ×

అది ములుగుజిల్లా అడవికి అర కిలోమీటరు దూరంలో కాస్త రోడ్డుకి ఉన్నామనుకుని ఉంటున్న ఊరు. అక్కడి నుంచి పది కిలో మీటర్లు పోతే కానీ పట్టణం రాదు దేనికైనా.

చిట్టి తొమ్మిదో తరగతి చదుతుంది ఇప్పుడు. సరిత ఇంటర్ సెకండ్ ఇయర్. అరుణ ఆంబులెన్స్ లో నర్సు గా పని చేస్తుంది. కాంట్రాక్ట్ లో. నాన్న చిన్నప్పుడే తాగి తాగి పోయాడు. అరుణ ఇంటర్ అయిపోగానే పై చదువులు చదువుదామనుకుంది. అంతకుముందే అమ్మ అనారోగ్యంతో చనిపోయింది.

" ఇప్పుడు వాళ్ళ జీవితమంతా చీకటి, వెన్నెల ఎంత కురిసినా మర్రి చెట్టుకింద చీమల పరిస్థితి వాళ్ళది." అందరూ జాలిపడేవారే గాని కాసిన్ని కొమ్మల్ని నరికి జాబిల్లిని దరికి చేర్చిన వాళ్ళు లేరు. శోక సంద్రంలో మునిగిపోయారు అక్కాచెల్లెళ్లు.

× × ×

ఆరు నెలలు గడిచాయి. కూడబెట్టిన సరుకంతా అయిపోయింది. వాళ్ళని సాదాల్సిన బాధ్యత అరుణ ఎత్తుకుంది. తెలిసిన వాళ్ళందరిని ఏదైనా పని ఇప్పించమని అడిగింది. నువ్వేం చేస్తావే పిల్లవి పోనీ పట్టణంలో తెలిసిన మూడు ఇండ్లలోకి మీ ముగ్గురుని తోలుతాను వాళ్ళ ఇంటి పనులు చేయాలి, పక్క బట్టలు తియ్యాలి, పిందాలి అవసరమైతే లోపలికి పోవాలి అంటూ అరుణతో వ్యంగ్యంగా మాట్లాడాడు ఓ కుల పెద్ద " మనిషి"

అరుణ కళ్ళు రివ్వున ఓ అగ్నిపర్వతంగా మండాయి అది వినగానే. వాడి ముఖం మీదే చెప్పుతో కొట్టినట్టు చూసి "పోయి నీ బిడ్డను తోలుపో" అని అనేసి వచ్చింది.

× × ×

అరుణ వాళ్ళమ్మ ఉన్నప్పుడు తల్లి ముగ్గురు కలిసి శ్రీశైలం మల్లన్న, అరుణాచలం అంటూ ఓ తెగ తిరిగేవారు కాస్త దైవ భక్తి గలోల్లు.

ఏమీ లేకపోయినా ప్రతి సోమవారం, శుక్రవారం పిల్లల కాళ్ళకి పసుపు పెట్టేది, దేవుడి కుంకుమ, గొంతుకి గంధం రాసేది. ప్రతి దాంట్లో దైవం ఉంటుదనేది. పచ్చగా ఉండే నా అయిదోతనం పాడుబడ్డ మద్యానికి బలైపోయింది మిమ్మల్ని గొప్పగా చదివించి మంచి " మనుషులకి" ఇచ్చి పెళ్లి చేస్తా అంటూ అరుణని చదివిస్తూ గర్వంగా చెప్పుకునేది.

× × ×

వాళ్ళ కాళ్ళు, వీళ్ళ కాళ్ళు పట్టుకుని అరుణ ఓ కాంట్రాక్టు ఉద్యోగం సంపాదించింది. చదివింది ఇంటరే ఐనా, చేరింది ఓ అంబులెన్సులో డాక్టరుకి తోడుగా నర్సు ఉద్యోగం లో. చిన్నప్పటి నుంచి అమ్మ నర్సుగానో, డాక్టర్ గానో చూడాలనుకుంది. ఆ ఆలోచనతో ఇంటర్ తర్వాత చేయాల్సిన చదువులూ, కోర్సులు అరుణ ముందే చదివింది. దాంతో ఈ ఉద్యోగం తేలికైంది.

చెల్లెల్ని స్కూల్ కి పంపింది. ఇంట్లోకి కావల్సిన సరుకులు ఒక్కొక్కటిగా తీసుకొచ్చింది. మరో ఆరు నెలలు గడిచాయి. ముగ్గురూ కలిసి కాళేశ్వరం వెళ్లొచ్చారు. కాస్త మెరుగు పడింది బ్రతుకు. అలా ఇంకో సంవత్సరం గడిచింది.

"వెన్నెల మర్రిచెట్టు ఆకులని తోసుకుంటూ సందులోంచి దూసుకుంటూ చెట్టుకిందికి వచ్చి వీళ్ళ మీద పడ్డది ఆ రోజు"

అది క్షణికాలవేనని వారికి తెలీదు.

× × ×

అది సెప్టెంబర్, వినాయకచవితి విగ్రహం తీసుకెళ్తున్న ట్రాక్టర్ కి ఆక్సిడెంట్ అయింది అని ఫోన్ రాగానే ఆగమేఘాల మీద అన్నీ సర్దుకొని బయలుదేరారు.

"సరిత కావాల్సిన సూదులు, అయోడిన్, కాటన్ అన్నీ పెట్టినవ్ గదా?"

అంటూ బండి ఎక్కి కూర్చున్నారు డాక్టరుగారు.

"ఆ పెట్టాను మేడం ఆక్సిజన్ కూడా నిండుగానే ఉన్నది." అని వెనకాల కూర్చుంది అరుణ.

డ్రైవరు కాస్త స్పీడుగానే నడుపుతున్నాడు. దారి మధ్యలో అనుకోకుండా ఎక్కడినుంచి వచ్చిందో స్కూటర్ మలుపు దగ్గర ఆగి ఉంది. దానిని చూడగానే డ్రైవరు సడన్ బ్రేక్ వేశాడు. స్టీరింగు పక్కకి తిప్పడంతో బండి కింద పడి తలకిందులైంది. అద్దంలోంచి ఓ చెట్టు కొమ్మ అరుణ తలకి గుచ్చుకుంది. డాక్టర్ మోచేయి విరిగినట్టైంది. డ్రైవరు స్పృహ తప్పి పడిపోయాడు. అంతా క్షణంలో జరిగిపోయింది.

"కాపాడాల్సిన వారికే ఇప్పుడు కాపాడాల్సిన వారు కావాలి."

దారిలో పోతున్న వారు చూసి పెద్ద ఆసుపత్రికి ఫోను చేస్తే పరుగున రెండు ఆంబులెన్స్ లు వచ్చాయి. ములుగు జిల్లా ఆసుపత్రిలో చేర్చారు.

యీ విషయం తెల్సుకున్న పిల్లలకు యేమి చేయాలో అర్థం కాలేదు. సంద్రం ఇంకిన ఎడారి బ్రతుకైంది. ఆ బస్సు,యీ బస్సు ఎక్కి ఆసుపత్రికి చేరారు. తూనీగలా రివ్వున ఎగిరే అరుణ అలా చలనం లేకుండా ఉండటాన్ని చూసి బోరున ఏడ్చారు. " వాళ్ళని ఓదార్చడానికి ఇప్పుడు అరుణ కూడా లేదు."

వారిద్దరిని పెద్ద డాక్టర్ పిలిచాడు. వారితో పాటు ఆ కాంట్రాక్టర్ కూడా ఉన్నారు.

"ఇది మేజర్ ఇన్సిడెంట్ తలలో తీవ్రమైన దెబ్బ తాకడం వల్ల రక్తం గడ్డ కట్టింది. ఆమెను హైదరాబాదుకి తీసుకెళ్లాలి అక్కడైతేనే తక్కువలో చేస్తారు."

"దీనికి ఎంత ఖర్చు అవొచ్చు సార్?"

అయ్యో ఎంత పనైందే అందరికీ సహాయం చేసే పిల్ల ఇలా దిక్కు లేని దానిలా చనిపోయిందే పాపం... దిక్కు లేక కాదక్క డబ్బు లేక...

"మీరు అక్కడ నిజాం హాస్పిటల్లో చూపిస్తే తక్కువలో లక్ష డెబ్బై వేలు వరకి అవుతుంది. అది కూడా కొంచెం త్వరగా చేయించాలి." అన్నాడు ఆ డాక్టర్ సందేహం లేకుండా.

కాంట్రాక్టరు, పిల్లలు ఒకరినొకరు చూసుకున్నారు. ఏం చేయాలో తెలియని అతను, ఏం జరుగుతుందో అర్థం కాని పిల్లలు.

× × ×

కాంట్రాక్టరు ఇద్దరినీ కూర్చోబెట్టి అక్కకి పెద్ద దెబ్బ తాకింది, హైదరాబాదుకి తీసుకెళ్లాలి, డబ్బులు లక్షా డెబ్బై వేలు అవుతుంది అన్నారు. మా తరపున యాభై వేలు ఇస్తాను. మిగతావి మీరు చూసుకోండి మీ సుట్టాలని అందరినీ అడగండి. ఇంకో పది రోజుల్లో చేయించాలి ఆపరేషన్. నేను వారంలో కలుస్తాను మిమ్మల్ని అని చెప్పి వెళ్లిపోయాడు.

స్కూల్కి వెళ్ళే చిట్టి కాలేజీకి వెళ్ళే సరిత ఇద్దరూ ముఖాలు చూసుకున్నారు. చిన్నబోయి ఉన్నాయి.

"డాక్టర్ చదివే వారికి ఫైనల్ పరీక్షలో ఇచ్చే క్వశ్చన్ పేపర్ ఇచ్చి వీరిని రాయమన్నట్టుంది వాళ్లకప్పుడు."

ఊరికి వెళ్లారు. బంధువులు ఎక్కువ తెలీదు. ఉన్నది ఊరు ఒక్కటే. బస్సు దిగగానే సీదా సర్పంచ్ ఇంటికి పోయారు. ఉన్న పెద్ద దిక్కు ఆయనే నని నమ్మి. అది వినాయక చవితి అవడంతో అందరూ మండపం దగ్గరే ఉన్నారు అని ఇంట్లో వాళ్ళు చెప్తే నేరుగా మండపం దగ్గర్కి పోయి జరిగిందంతా పూస గుచ్చినట్టు చెప్పింద్రు.

" సరేనమ్మా నేను మన ఎమ్మెల్యే గారితో మాట్లాడి ఒక ఇరవై వేలు ఇప్పిస్తా. మీరు ఒక పని చేయండి మన ఊర్లో నూట ఇరవై గడపలు ఉన్నాయి గడపకీ వెయ్యి ఇచ్చినా కూడా లక్షా ఇరవై వేలు అవుతాయి. ఖర్చులకి సరిపోతాయి అని సలహా ఇచ్చాడు.

పిల్లలు ఇద్దరూ కలిసి చెమ్మగిల్లిన కళ్ళతో ప్రతి గడప తడిపారు. ఉన్నవాళ్ళు లేనంతా, లేని వాళ్ళు కూడా లేనంతాలోనే ఇచ్చారు. తాళం వేసిన ఇంటి ముందు ఒక పూటైనా గడిపారు. అన్నీ ఇండ్లు తిరిగి డబ్బు జమ చేసే వరకి వారం రోజులు గడిచాయి. ఓ మానాన గాని ఇష్టలేదు బిచ్చ గాళ్ళని చూసినట్టే చూశారు. అన్నీ డబ్బులు లెక్క చేస్తే అరవై వేల కంటే ఎక్కువ కాలేదు. పిల్లల నోటి నుంచి మాట కూడా రాలేదు. కానీ కంటి నుంచి నీరు మాత్రం ఆగట్లేదు. ఏమి చేయాలో తెలీదు.

సర్పంచ్ దగ్గరి డబ్బులు కలుపుకుంటే ఎనభై వేలు, పట్టుకొని కాంట్రాక్టర్ దగ్గర్కి వెళ్ళి చెప్పారు.

"సరేనమ్మ మన ప్రయత్నం కాళ్ళా వేళ్ల పడదాం పద" అంటూ అరుణని హైదరాబాదుకి తెల్ల బండిలో తీసుకొచ్చారు. ఒక పూట అబ్సర్వేషన్ లో పెట్టి డబ్బు సరిపోవు అన్నారు. ఆపరేషన్ ఇంకో పూటలో చేయాలి ఈలోగా డబ్బు తేవాలి లేకపోతే ప్రమాదం చనిపోతారు అని చెప్పి నర్సమ్మ వెళ్లిపోయింది. కాంట్రాక్టర్ డబ్బు చేతిలో పెట్టి మళ్ళీ వస్తా అన్నాడు.

× × ×

పూట గడిచింది ఇంకా క్షణాలే మిగిలాయి. పిల్లలు ఇద్దరూ అక్క దగ్గరే కూర్చున్నారు ఏడుస్తూ. కన్నీరు కూడా ఇంకిపోయింది.

" ఏడవకండమ్మా జరిగిందంతా తెలుసు. వీళ్ళు మనుషులే పశువులు కాదు, కానీ మానవత్వం అగాధంలో కూరుకుపోయింది. అది రావాలన్న ఆశ ఎవరికీ లేదు. తీసుకొచ్చే ఆలోచనా, అవసరం ఎవరికీ లేదు. కనీసం మీరైనా మరలా డాన్ని వీళ్ళకి పరిచయం చేయండి అది అడవిలోంచే మొదలు పెట్టండి."

అంతే! మంచి కోర్కె మానవత్వ శకం ముగిసింది.

ఒక్క ముసుగు ధరించిన తెల్లబండి ఒకటి ఊర్లోకి వచ్చింది ఊర్లో ఒకావిడ చూసి

" అయ్యో ఎంత పనైందే అందరికీ సహాయం చేసే పిల్ల ఇలా దిక్కు లేని దానిలా చనిపోయిందే పాపం."

"దిక్కు లేక కాదక్క డబ్బు లేక, ఊర్లో అందరినీ అడగగా అరవై వేలు వచ్చాయంట. అదే మన గణేషుడి చందా మాత్రం లక్ష రూపాయలొచ్చాయి. పెట్టుబడి పోను నలభై వేలు మిగిలాయి. ఇచ్చినా బాగుండేమో"

"పాడు మనుషులు విగ్రహానికి ఉన్నంత విలువ మనిషి ప్రాణానికి లేదు.

"సరే కానీ అక్క నువ్వెంత ఇచ్చావ్ వాళ్ళకి"

"ఆ ఇచ్చానే ఆరు వందలు, మరి నువ్వో"

అంటూ జవాబు ఇవ్వకుండానే వెళ్ళిపోయారు. వర్షం పడుతుంది వీళ్ళ మాటలు దూరం నుంచి విన్న చిట్టీ కి ఒళ్ళు మండుతుంది. ఒక రిక్షాలో అరుణని ఇంటి నుంచి తిస్కెళ్తున్నారు. అదే రోజు వినాయకుని నిమజ్జనం. అదే ఊరేగింపులో అరుణ అంతిమ ప్రస్థానం.

ఓ పక్క వర్షంలో అరుణ దహనం మరో పక్క జనాల ఊరేగింపు సందడి. దూరం నుంచి ఏదో పిలుపు అమ్మ పిలిచినట్టైంది. చూస్తే అంతా అడవి ఇద్దరూ కలిసి అటు వైపుగా నడిచారు. మళ్ళీ ఊర్లో కనిపించలేదు.

అరుణోదయం చీకటిని అలుముకుంది.

" ఆ రోజు వినాయకుడు చేరిందిగంగా, ఒడిలోనైనా, చనిపోయింది మాత్రం ఇద్దరి కన్నీటి సంద్రంలో."

మనుషులలో కనీస మానవత్వం అవసరం ఇప్పుడు.

-శశిధర్ నాలిక
7032223413

కారణం ఎవరు?

బీటలు వారిన దే(దా)హంతో
నేలతల్లి విలవిలలాడుతున్న వేళ
రైతన్న కన్నీటితో ఆకాశం వంక
నిరాశతో ఎదురు చూస్తున్నవేళ
తను కార్చిన కన్నీరు
సూర్యుని తా(కో)పానికి
ఆవిరై పోతున్న వేళ .
కర్షకుని కంటి నుండి ఉబికే
కన్నీటికి కారణం ఎవరు?

దేవుడు కరుణించాడని,
చిరుజల్లు కురిపించాడని
సంతోషంతో అప్పుచేసి,
పుస్తెలు కుదవ పెట్టి,
విత్తు నాటి సేద్యం చేసి
పెదవిపై నవ్వు పలకరించగా
కుటుంబంలో ధైర్యం నింపి.

కాయ కష్టాన్ని పణంగా పెట్టి
ప్రకృతిని అమ్మగా నమ్మిన
పుడమి తల్లి ముద్దుబిడ్డ కు
అంతలోనే ప్రకృతి
వికృత రూపు దాల్చి
విలయ తాండవం చేస్తుంటే
రైతు మనసున రేగిన
ఆ కల్లోల విషాదాశ్రువులకు
కారణం ఎవరు?

పడుతున్న అకాల వర్షాలతో
పంట తడిచిముద్దవుతుంటే
ప్రతిసారీ ప్రకృతి పగబట్టి
రైతుపై కరాళ నృత్యం చేస్తుంటే)
ఆకలితీరని పుడమితల్లి
ఆక్రందనలతో అల్లాడుతుంటే
నాటు వేసిన రైతు గుండె
నేడు కోతకు గురవుతుంటే
పొట్టను నింపే సత్తా ఉన్న రైతు
నిస్సత్తువ గా మిగులుతుంటే
కర్షకుడు కారుస్తున్న కన్నీరు
వర్షపు నీటితో జత కడితే
ఆ కనపడని కన్నీటి కి కారణం ఎవరు?
పంట చేతికొచ్చు సమయాన
వరదొచ్చి పంట నీట ముంచగా
ఆశలన్నీ నిరాశతో,
అప్పు తీర్చలేని స్థితిలో
కడుపున పుట్టిన పిల్లలకు
పట్టెడన్నం పెట్టలేని దుస్థితిలో
తను నాటిన చెట్టుకు
తనే ఉరి అవుతున్నాడు.
తను పడిన కష్టం కాష్టమై
కట్టెలతో కలిసి జ్వలిస్తుంటే
రైతు ఉసురు ఉసూరుమనడానికి
కారణం ఎవరు?
ప్రపంచం అభివృద్ధి వైపు
పరుగులు తీస్తుంటే
స్వయం సమృద్ధి లేక
రైతు చతికిలబడుతున్నాడు..
తరాలు మారుతున్నా
రైతు తలరాత మారడం లేదు.
చేతిగీత అరుగుతున్నా
బ్రతుకు గీత మారడం లేదు
ఆగని రైతన్న మరణాలకు
మూల్యం చెల్లించవలసిందెవరు?
ముంపుబారిన పడిన
రైతు కుటుంబానికి ఆసరా ఎవరు ?
ఈ అతుకుల చితుకుల
బ్రతుకు స్థితికి కారణం ఎవరు ?

-ధూళిపాళ్ళ మాధవికిశోర్.
గుంటూరు.

కవి

హృదయాన్ని
భాషగా వాడేవాడు కవి
మనసును....
శ్వాసగా నిలిపేవాడు కవి
అక్షర రాసులకు ప్రాణం పోసి
గాయపడ్డ పదాలకు ఔషదం రాసి
సామాజిక చైతన్య విప్లవ భావాలను
ఉక్కుపిడికిలితో ఊపిరి పేజీలపై
ఉప్పెనలా మెల్కోపే సూర్యుడే 'కవి'

-డాక్టర్ పగిడిపల్లి సురేందరు
8074846063

బతుకు మెట్లు

మన నూతన పార్లమెంటు భవనమంటే మాటలా?
బి జె పి పరిపాలనంటే పిల్లలాటలా?
అంత పెద్ద గర్భగుడి లో అగంతకుల ప్రవేశమా?
కట్టు దిట్టమైన భద్రతా వలయాన్ని చేధించి విన్యాసమా?
టియర్ గ్యాస్ వదులుతూ ఇంత నిర్భయమా?
ఘటన ! వింతనా- విచిత్రమా-విభ్రమమా.....
పాలుపోని ప్రశ్నలెన్నో?
22 వసంతాల తదుపరి చూపించిన ఝలకా?
ఇంకా మేమున్నామనే హెచ్చరికా?
చింతించగా.....
ఇంటి దొంగలే ఈ ఉపద్రవానికి మూలకారణమా?
పాలకుల పనితీరుకు నిదర్శనమా?
రక్షకభటుల అతి గారాభ వైపల్యమా?
ప్రవేశకులు పండగ జరుపుకుంటు ఉంటే.....
పాలకులేమో ఒకరిపై ఒకరు దూషణ- భూషణలు
ప్రతిపక్షాల నవ్వుల కవ్వింపులు
వేగలేక ! తాత్కాలిక ఉపశమన ఉత్తర్వులు
ఆపై కమిటీలు - కథా కమామీషులు
మొసలి కన్నీళ్ళు
మేకపోతు గాంభీర్యాలు
టీవీలు చూసే ప్రజలకు తమభారీ ఆర్భాటాలు
సభలలో నాటి పెద్దలపై కసుర్లు బి విసుర్లు
దేశం ఆగకుండా పరిగెడుతుందనే స్లోగన్లు
తిరోగమనానికి దీపాలు
పురోగమనమంటు లేని బాఖాలు
ఇదే అదునుగా రానున్న ఎన్నికలకు ఏర్పాట్లు
నిర్రందిగా సాపాట్లు ప్రజలపై వేట్లు
తుఫాను కంటే వేగంగా సంక్షేమ పథకాల రాకెట్లు
ఓటర్లను ఊపిరాడకుండా విసిగించే
ప్రసంగాల ఇక్కట్లు జనాలను
చైతన్యరహితుల చేయు నాయక అగచాట్లు
డెబ్బది ఏడులు ముగియగా
నవీననేతల విశృంఖల సిగపట్లు
వడ్డిస్తారు మనకు గప్పాల బొబ్బట్లు
ఆదమరిస్తే మనుగడకు తూట్లు
విడవాలి మనం కునికి పాట్లు
అప్పుడే ఎక్కగలం బతుకు మెట్లు

-నమిలకొండ నాగేశ్వర్ రావు
8688553470

వాన పదం

ఏ భావం ఎదన కదిలి
ఆ మేఘం కరిగేనో...
ఏ రాగం మదిని తడిమి
వాన వీణ పలికేనో.

అవని మేని హృదయలకు
చినుకే తళుకుల దీపం
పంట చేల సిరులకు
చినుకొక మమతల హారం.

ప్రాణి కోటి హర్షమై
ప్రతి ధ్వనించు నాదం
రైతు గుండె గొంతు గా
మ్రోగే గీతం వర్షం..

అల్లుకునే పద రవళుల
హరిత దీప్తి వాన పదం.
అంబర తీరం దాటే
సంబరాల నవ పథం.
పచ్చదనం తుంచేటి
స్వార్థ నీతి వదలాలి మనం
ప్రకృతి మాత కను వెలుగై
జగతిని రక్షించుదాం!

-వెల్ముల జయపాల్ రెడ్డి
9441168976

నాగన్న పదాలు

ఆధునిక నడకె రుజువు
టి.వి.లు తీసెను పరువు
స్త్రీకి స్త్రీనె శత్రువు
ఓరి! నాగన్న

విశ్వాసమైనది కుక్క
బాగ్యమిచ్చు నక్క
"కూల్పు" పేక ముక్క
ఓరి! నాగన్న.

రాజకీయం కంపు
ఆరాచకమే పెంపు
దూర ముండెటె సొంపు
ఓరి! నాగన్న.

కలరు మనకు చుట్టాలు
దరి చేరని గొట్టాలు
ఎండ మావి చట్టాలు
ఓరి! నాగన్న.

-నమిలకొండ నాగేశ్వర్ రావు
8688553470

పుస్తక సమీక్షలు

అక్షరాన్ని అందరికీ నేర్పేస్థాయికి ఎదిగిన కవి హజరత్తయ్య

అక్షరము నేర్చుకుని విద్యార్థి దశ దాటి ఆ అక్షరాన్ని అందరికీ నేర్పేఉపాధ్యాయ స్థాయికి ఎదిగిన పిల్లి హజరత్తయ్య గారు మొదటిసారిగా కవితావనంలోకి ప్రవేశించి తన వంతుగా కొన్ని కవితా పుష్పాలను పూయించారు.

"ఆప్యాయత అనురాగాలు లేని చోట/ బంధాలు వెతకడమంటే/ ఎండమావులు నీటి చెమ్మకై/ అన్వేషించడం లాంటిది" అంటూ ఆత్మీయ పలకరింపు కవితలో లోతైన భావాన్ని పలికించారు.

"నేనే చేయగలను/ నేనే గొప్పయని/ కళ్లుమూసుకుపోయి ప్రవర్తించిన/ మేధావులు మృత్యుహస్తాలకు చిక్కి పోయారు" అంటూ మానవుని సంకుచిత మనస్తత్వమును ఎండగట్టారు.

వెలుగు దివ్వెలు కవిత్వం మొత్తము ఆలోచనాత్మకమే, ఆవేదనాభరితమే తప్పనిసరిగా చదవవలసిన కవితా సంపుటిది. దీంట్లో ఎన్నో కవితలు ప్రశ్నిస్తాయి,సమాజం మారాలని ఘోషిస్తాయి.

జన్మనిచ్చిన అమ్మకు జన్మతః గుర్తుండేలా
మరుజన్మకైనా మరలా వ్రాయగలమా
మరో జన్మకైనా మరి చూడగలమా
అందుకే ఈ జన్మలో.....పూయించారు

"వెలుగు దివ్వెలు" కవి పిల్లి హజరత్తయ్య గారు.

అమ్మ తనపు ఆలోచనలై
అక్షర పలుకుల భావాలతో
పద భావాలను పూమాలగా అమర్చి
ఆశయంతో అక్షర పదాలను కూర్చి
ఆలోచనతో తనకు తానే కవియై
అక్షరమనే ఆయుధంతో
కలము పదముల కదలికతో
భావమని ఎత్తుగడలో
అక్షరాన్ని బంధించి పూయించాడు
"వెలుగు దివ్వెలు"
చిరునవ్వుల సభ్యతతో చిద్విలాసమై
కవితకు కాదేది అనర్హం అన్నట్లు
అక్షరభావాలతో ఆలోచన చేస్తూ
భావాలకు స్వేచ్ఛనిచ్చి భావోద్వేకంతో
అక్షర పూదోటలో గవాక్షరాలను గుప్పిస్తూ
అకుంఠిత దీక్షతో వెలుగులు పూజించాడు
తన వెలుగు దివ్వెలను
వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్య
సమసమాజ రుగ్మతలకు ఆలవాలమై
ఉశ్వాస నిశ్వాసలకు మణిహారమై
సమర శంఖపు శబ్దాల ధీరత్వమై
సామాజిక చైతన్యపు వెలుగు దివ్వె
అసాంతం కొత్తదనం కదలికలో
అక్షర పద భావాలకు ఆజ్యం పోసి
అక్షర అక్కతులకు ప్రాణం పోసి
అక్షర శిల్పంతో అక్షరాలను పలికించి
ఆర్ద్రతతో అక్షర అమరికలకు
సేద్యం చేసి
అక్షర అమరికతో అలరించాడు

- పిల్లి హజరత్తయ్య
9848606573

వెలుగు దివ్వెలు.
శ్వాసకు ఊపిరి తన జీవితం
సాగే నడకలో ఎదురొడ్డిన ఆటంకాలు
వేగే జీవిత బంధంలో తెలియని కష్టాలు
మానవత్వం మోడుబారిన బతుకులు
స్వేచ్ఛ సమానత్వం వెలిగిన కోణం
తేజో ప్రకాశమైన కిరణధారులతో
నివురుగప్పిన నిప్పులా మొండి ధైర్యం
జీవితం వెలగాలంటే నమ్మకం మరో రూపం
సంసారం బాగుండాలంటే సమర్థత అవసరం
చేతులెత్తి ప్రార్థిస్తున్నా కనికరించని ఈ లోకంలో
అన్నీ తానే జన్మ బంధమై ఆశయాల వెలుగై
రక్త బంధపు రిక్తహస్తాలతో ముడి వేసి
నిశ్శబ్దాన్ని చేధించిన అమృతనం
మహిమాన్విత మాతృమూర్తి
అడుగుజాడల్లో అక్షర కీర్తి
అక్షర గవాక్షరాల జీవన పయనం
వెలుగు దివ్వెలు కవిత్వం
కష్టాల కడలి తరుముతున్న
కుటుంబంలో అటు పోట్లు ఎదురవుతున్న
మసక బారుతున్న బతుకు పుస్తకానికి
మనసు మదిలో జ్ఞానం అనే ఆలోచనతో
అక్షరాలకు జీవం పోసిన
అక్షర ప్రేమికుడు పిల్లి హజరత్తయ్య
కలల సాకారపు కదలికలో
కదలికల ఆకారపు అక్షరాలతో
నిత్యాక్షర పదభావాలతో అక్షరాలను
సత్యాన్వేషణలో కదిలే కలము కదిలించి
చిలిపి నవ్వుల మాటున దాగిన
ఓ అంతరంగ కథకుడై
ఓ అక్షర సేద్య హాలికుడై
ఓ పరిమళ పుష్ప మకరందమై
ఓ వచన భావాల సమరమై
కదిలే కలముకు అక్షరము తోడై
అక్షరానికి భావము పదమై
భావానికి ఆలోచన వెలుగై
వెలిగించిన ఓ చిరు దివ్వె
వెలుగులు పూయించిన వెలుగు రేడు
వెలుగు దివ్వెలు అక్షర రూపం
పద భావ నిక్షిప్త కవితలల్లి
రస రమ్య ఆక్షేప పదములల్లి
అక్షర రూపం దాల్చాడు హజరయ్య పిల్లి
కృష్ణవేణి తరంగాల తుంపరలో
అభి సారిక నిత్య పలుకులలో
కావ్యమనే కదన రంగంలో
సాహితీ లోకాన రాతగీతి పలికించి
హజరత్తయ్య ఆలోచన సాహిత్యమై
సాహితీ కవుల సరసన మరో రూపమై
సాహితీ సమరాంగాన కథకుడై
సాహితీ లోకాన పుస్తక రూపుడై
సాహితీ వెలుగుల కాంతిరేఖయై
సాహితీ అక్షర పిపాసికుడై
సాహితీగవాక్షర మణిహారమై
సాహితీ సేవలో సేవకుడై
సాహితీ ఆలోచన సమర శంఖమై
సాహితీ కవుల సరసన మరో అడుగై
వెలుగు దివ్వెలు కవితా రూపమై
అక్షర ఆలోచన చేస్తూ
సాహిత్య తెలుగు భాషకై
సాహితీ లోకాన దివ్వె
హజరత్తయ్య "వెలుగు దివ్వెలు"

-షేక్.రహీమ్ సాహెబ్,
7330938773



-బండిరాజుల శంకర్
సెల్: 99480 50608

శిక్ష

కథ

విధిరాత, విధాత రాతకి కొన్ని జీవితాలు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతుంటాయి. మానవజన్మ ఎంతో పవిత్రమైనది, ఎన్నో పూర్వ జన్మల సుకృతం అంటారు. నిజమే అయ్యుండొచ్చు. కానీ నా తలరాత ఇలా ఎందుకు ఉందో తెలియదు.

నా పేరు విజయ్ అని పెట్టారు నా తల్లి దండ్రులు. ఎక్కడో మారుమూల పల్లెలో నివాసం ఉంటూ కూలి నాలి చేసుకుంటూ పూట గడవడానికి ఇబ్బంది లేకుండా జీవనం సాగించేవారు.

నేను కడుపున పడినప్పుడు చాలా సంతోషించారట. మన ఇద్దరి ప్రేమ ప్రతిరూపం అంటూ మురిసిపోయారట. ఆ సంతోషం ఎక్కువ రోజులు వారికి మిగలలేదు.

వారికేమి తెలుసు నేను అందంగా ఆరోగ్యంగా ఉన్నానో లేదో...

మారుమూల పల్లె అయిపోయె. వైద్యులు దొరకరు, కేవలం మంత్రసానులు చూసేవారు. వంద మైళ్ల దూరంలో ఉన్న పట్నానికెళ్తే తప్ప తెలుసుకోలేరు నా పరిస్థితిని.బస్సు సౌకర్యం లేదు, ఏదో ముళ్ల మట్టి దారి తప్ప. అంత దూరం వెళ్లి వైద్యులకి చూపించి సలహాలు తీసుకునే పరిస్థితులు లేకపోయె.

నేను అమ్మ కడుపులో మొదటిసారి కదిలినప్పుడు ఆనందభాష్పాలలో మునిగిపోయిందట. ఎప్పుడెప్పుడు నన్ను ముద్దాడుతోనని మురుసిపోయిందట. ఆ సమయం రానే వచ్చింది. నవమాసాలు పూర్తి చేసుకుని ఈ లోకం లోకి వచ్చేసాను. మా ఊరి మంత్రసాని నాకు పెద్దమ్మ అయిన సుబ్బమ్మ నన్ను మొదట ఎత్తుకుని కన్నీళ్లపర్యంతం అయ్యిందట.

అమ్మ కొద్దిసేపటికి కొంచెం శక్తినంతా కూడగట్టుకుని బిడ్డని చూడాలని సైగ చేసిందట. పెద్దమ్మ ఏడుస్తుంటే ఆనందంలో ఏడుస్తుందనుకుందట. తువ్వాలుతో కాళ్ళు కనపడకుండా ఇచ్చిందట పెద్దమ్మ నన్ను మా అమ్మ చేతుల్లోకి, ఒడిలోకి తీసుకుని నుదిటి మీద ముద్దు పెట్టుకుని ప్రసవ వేదనని అంతా మరచిపోయిందట మా అమ్మ.

నా ఒళ్ళంతా తడుముతూ ఒక్కసారిగా తువ్వాలు తీసి చూసేసరికి అంగవైకల్యంతో నేను. పోలియోతో పుట్టానని కూడా తెలియదు అప్పటికి. చాలా సేపు అశ్రువులు చిందించి... నా కొడుకు అని అక్కున చేర్చుకుందట.

అమ్మా నాన్నలు అల్లారు ముద్దుగా చూసుకుంటు వచ్చారు. నాకు వారి కష్టం బాగా తెలుసు, నా కాళ్ళని బాగు చేయించాలని ప్రయత్నాలు చేస్తూ ఉండేవాళ్ళు.వాళ్ళు తినడం మాటేమో గాని నాకు ఏలోటు రానీయలేదు.

అలా కొద్దిరోజులు గడిచాక మా ఊరికి కరెంట్ తో పాటు రోడ్డు మార్గం కూడా వచ్చింది. అమ్మా నాన్నలు నన్ను పట్నం తీసుకెళ్లడానికి రెండు నెలలు రేయనక పగలనక కష్టపడుతూ కూలికి పోయి నాలుగు రాళ్లు పోగేసుకున్నారు. ఆ డబ్బులతో నన్ను పట్నం తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించారు. అప్పటికి వైద్యులు నన్ను పరీక్ష చేసి ఎటువంటి వైద్యం చెయ్యలేమని ఇదొక వైరస్ వల్ల వస్తుందని చెప్పారు.

ఇక చేసేది లేక ఊరికి తిరిగి వెళ్లిపోయాము. నా జీవితాంతం పాకుతూ ఉండిపోవాలని అర్థమైంది. వైద్యులు సలహాలు కొన్ని ఇచ్చి పంపారు. పోలియో భాధితులకి ప్రభుత్వ పథకాలు లభిస్తాయని తెలియజెప్పి నా పేరుని ఆ పథకాలలో ఎలా చేర్చాలో చెప్పి పంపించారు.

అమ్మ నాన్నలు అష్ట కష్టాలు పడి ఆ ప్రభుత్వ పథకాలలో పేరు నమోదు చేయించారు. అప్పటి నుంచి నాకు నెల నెలా కొద్దిగా డబ్బులు వచ్చేవి.మా

సరదా సరదాగా నేటి కవిత ఆత్మీయ సమ్మేళనం !

'నేనొక్క నిశ్శబ్దాన్ని' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దాస్యం సేనాధిపతి



'కవితా కాంచనం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైరాగ్యం ప్రభాకర్



'కొత్త దారుల కోసం' పుస్తకాన్ని ఆవిష్కరించిన దాస్యం సేనాధిపతి

'నేటి కవిత డైరెక్టరీ' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎర్రం రాజారెడ్డి



'నాది కానిది' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దాస్యం లక్ష్మయ్య

ఉదయసాహితి గోదావరిఖని ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత దాస్యం లక్ష్మయ్య సారథ్యంలో ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు, అమృతలత జీవన సాఫల్య పురస్కార గ్రహీత దాస్యం సేనాధిపతి నేత్రుత్వంలో గత అయిదు సంవత్సరాలుగా అంతర్జాలంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న "నేటి కవిత" వార్షికోత్సవ సందర్భంగా కరీంనగర్ లోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో 24 డిసెంబర్ ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహింపబడింది. స్నేహ పూర్వక పలకరింపులతో... ఆత్మీయ పరామర్శలతో ఆనందాలను ఒకరికొకరు పంచుకోవడం అందరిని ఆకట్టుకుంది. యాంత్రికంగా ఎవరి వృత్తుల్లో వారు తలమునకలై వున్నా 'నేటికవిత' సమూహ సభ్యులు రెండు రాష్ట్రాల నుండి 100 మంది ప్రతినిధులు పాల్గొని సరదా సరదాగా ఉదయం ఎనిమిదినర్ర నుండి సాయంత్రం నాలుగున్నర వరకు ఆటపాటలతో కనుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమం సభ్యుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

శ్రీయుతులు ఎర్రం రాజారెడ్డి, వైరాగ్యం ప్రభాకర్, మేజర్ రేల్ల సంజీవ్, నగునూరి రాజన్న తదితరులతో ఏర్పడిన ఆహ్వాన కమిటీ ప్రతినిధులకు ఏవిధమగు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఉదయం 10 గంటలకు వాగేశ్వరి కళాశాల అధినేత బి. గోపాల్ రెడ్డి జ్యోతి ప్రకాశనం చేసి సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ కవుల రచనలతో నేడు సమాజం చైతన్యవంతమైందని పేర్కొన్నారు. వారు రచనా రంగంలో చూపించిన మార్గం నేడు అందరికి స్ఫూర్తి దాయకమని అన్నారు. 'నేటికవిత' ఆత్మీయ సమ్మేళనానికి మా వాగేశ్వరి కళాశాల వేదిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. సప్తవర్ణ శోభితంతో హరివిల్లును తలపించే విధంగా 'నేటికవిత' సభ్యులతో విరాజిల్లడం హర్షణీయమని అన్నారు. 'నేటికవిత' ద్వారా దాస్యం సోదరులు చేస్తున్న కృషి అందరికి ఆదర్శమని అన్నారు. నేడు అంతర్జాల సమూహాల్లో 'నేటికవిత' అగ్రభాగాన నిలవడం ఆనందదాయకమని పేర్కొన్నారు.

ప్రారంభ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య 'నేటికవిత ' ద్వారా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. కవిత్వం, కథలు, గజల్స్, గేయం, పాట, దృశ్య కవితా గానలహరి, కవిత్వ విశ్లేషణ, దృశ్య రూప పరిచయ వేదిక, నాకు నచ్చిన కవిత వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న సభ్యుల సేవలను ప్రశంసించారు. సమూహ సలహాదారులు దాస్యం సేనాధిపతి ప్రతీ వారం కవిత్వ ఫలితాలను ప్రకటిస్తూ అందరినీ ముందుకు నడుపుతున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దాస్యం సేనాధిపతి మాట్లాడుతూ ' నేటి కవిత ' సమూహం విభిన్నమైన కార్యక్రమాలతో అందరికీ శిక్షణా కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి మద్దెల సరోజన స్వాగతం పలికారు. ఎర్రం రాజారెడ్డి, కొమురవెల్లి అంజయ్య , వైరాగ్యం ప్రభాకర్, మేజర్ సంజీవ్, లింగుట్ల వెంకటేశ్వర్లు, నూగూరి నాగవేణి, దుగ్గరాజు లక్ష్మీ పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఝాన్సీ రెడ్డి, ఆది విజయలక్ష్మి శ్రీనివాస్, అనూశ్రీ సభా సమన్వయకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి కళాశాల అధినేత శ్రీ గోపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

ఇటీవలనే సంస్థ సభ్యులు ఎన్. సి. సి. ఆఫీసర్ రేల్ల సంజీవ్ కెప్టెన్ నుండి మేజర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా 'నేటికవిత' ద్వారా సత్కరించారు. అంతకుముందు ఎన్. సి. సి. కాడెట్స్ అతిథులకు ఘన స్వాగతం పలికారు.



పుస్తక ప్రదర్శన :

ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఉదయం 9.30 కి ప్రముఖ కవి,రచయిత డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ ప్రారంభించారు. శ్రీమతి స్వప్న కృష్ణ కాసనగొట్టు నిర్వహించారు. సభ్యులంతా తిలకించారు.

పుస్తకావిష్కరణలు :

డాక్టర్ చీదేళ్ల సీతాలక్ష్మి గారి 'కొత్త దారులకోసం'

నూగూరి నాగవేణి గారి 'నేనొక నిశ్శబ్దాన్ని' పుస్తకాలను దాస్యం సేనాధి పతి ఆవిష్కరించారు. కందుకూరి మనోహర్ గారి 'నాది కానిది' పుస్తకాన్ని శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య,

శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య, వకుళ వాసుల సంపాదకత్వంలో వెలువడిన 'కవితా కాంచనం' పుస్తకాన్ని వైరాగ్యం ప్రభాకర్,శ్రీదాస్యం లక్ష్మయ్య, విజయలక్ష్మి నాగరాజుల సంపాదకత్వంలో వెలువడిన 'నేటి కవిత డైరెక్టరీ' పుస్తకాన్ని ఎర్రం రాజారెడ్డి ఆవిష్కరించారు.

కవి సమ్మేళనాలు

హాజరైన ప్రతినిధులు 5 ఆవృతాలలో కవితాగానం చేశారు. శ్రీమతి విజయలక్ష్మి నాగరాజు, నల్లు రమేష్, వకుళ వాసు, మేరుగు అనురాధ, కాసనగొట్టు స్వప్న కృష్ణలు అధ్యక్షత వహించగా, వెగ్గలం శుభాషిణి, నాగునూరి రాజన్న, కొమరోజు మాధవి, చిందం సునీత, ఆది విజయలక్ష్మి శ్రీనివాస్ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.

అవార్డుల ప్రదానం / సన్మాన సత్కారాలు

మధ్యాహ్నం 2 నుండి నాలుగున్నర వరకు సంస్థ పక్షాన ఇవ్వబడే ' **సహస్ర కవితా స్ఫూర్తి**', '**కవితా విభూషణ** ', ' **కవితా భూషణ**' అవార్డులు గల విజేతలకు ప్రదానం చేశారు. అనంతరం '**బృహత్ సాహిత్య ప్రహేళిక**', '**సంస్థాగత గేయ రచన**', ' **చిత్ర కవిత**' విజేతలను శాలువా, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.సమన్వయ కర్తలు డ్రెస్ కోడ్ తో హాజరై అందరిని అలరించారు. వెగ్గల ఉషశ్రీ సమన్వయకర్తగా వ్యవహరించారు.

ముగింపు సమావేశం :

మూడున్నరకు ముగింపు సమావే శం జరిగింది. దాస్యం లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా దాస్యం సేనాధిపతి హాజం ్యారు.

ఈ కార్యక్రమంలో శ్రీమతి దాస్యం గోదాదేవి, శ్రీమతి దాస్యం గీతా రాణి, శ్రీమతి భవాని, దాస్యం హరీష్ మరియు భావన దంపతులు, ఎర్రం రాజారెడ్డి దంపతులు, బుక్కపట్నం రమాదేవి, ఉరిమళ్ళ సునంద తదితరులు పాల్గొన్నారు.

మేజర్ సంజీవ్ వందన సమర్పణతో ముగిసింది.

కె. అరుణ కీర్తి పతాక గారి,నృత్య ప్రదర్శన

ఆత్మీయ సమ్మేళానాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న వాగేశ్వరీ విద్యాసంస్థల అధినేత బి. గోపాల్‌రెడ్డి. చిత్రలో ఎడమ నుండి ఎంర్రం రాజారెడ్డి, లక్ష్మీపద్మజ దుగ్గరాజు, వైరాగ్యం ప్రభాకర్, దాస్యం లక్ష్మయ్య, దాస్యం సేనాధిపతి, ఎన్. నాగవేణి, మేజర్ సంజీవ్, కొమురవెల్లి అంజయ్య, లింగుట్ల వేంకటేశ్వర్లు, ఝాన్సీరెడ్డి, అనూశ్రీ, విజయలక్ష్మి శ్రీనివాస్ తదితులు.

వకుళవాసును సన్మానిస్తున్న అతిథులు.

పుస్తకం ప్రారంభించి సందర్శించిన వైరాగ్యం ప్రభాకర్. చిత్రంలో లక్ష్మీపద్మజ దుగ్గరాజు,కాసనగొట్టు స్వప్న.

కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులు.జ

సృజనకర్త: **సుధామ**,9849297958
నిర్వహణ: **విహారి, శాంతమూర్తి**

రాసే ఆసక్తి కలవారు సప్తపదులు వాట్సప్ గ్రూప్‌లో చేరి అక్కడ నియమాలు తెలుసుకుని గ్రూప్‌లో రాయండి. రోజూ అక్కడ వందలాదిగా వచ్చేవాటి నుంచి ప్రతివారం ఎన్నికయిన 25 సప్తపదులు "నేటినిజం"లో ప్రచురితం కాగలవు.

సిద్ధుడు,
శుద్ధుడు,
ఆంతరిక ప్రశాంతత కలిగిన
స్థిరచిత్తుడు బుద్ధుడు.
-వేము విజయ్ కుమార్
మనుబోలు ,నెల్లూరు జిల్లా

వసంతం
భాస్వంతం
ఏటేటా జరుపుతుంది
ఘనంగా ఋతురాణికి సీమంతం
-సూర్యదేవర రవికుమార్-గుంటూరు

కలిమి
చెలిమి
మనిషికి ఉంటే ప్రతి చోటా బలిమి...!!
-జి.కె.నారాయణ,జోగులాంబ

దడి
గడి
-గతమయ్యాక ప్రియా !
ఇప్పుడు ఎందుకీ కంటతడి
-కరి శారద, హైద్రాబాదు

అరువు
పరువు
గౌరవంగా మరణిస్తే ,
చివరికి అవుతావు ఎరువు
-వి శ్రీనివాస మూర్తిహైదరాబాదు

ఎద్దు
మొద్దు
బానిసత్వానికి మూర్ఖత్వానికి చూపేరు
నిలువునా సరిహద్దు
-భాగవతుల కృష్ణారావు,హైద్రాబాద్

సవ్వడి
వెల్వడి
శరాన్ని సంధించి
లక్ష్యాన్ని ఛేదించే కవ్వడి
-ఐ.వరలక్ష్మీదేవి, కర్నూలు

బాసలు
యాసలు
సమూహమున చౌర్యమునకు లభించు
అన్యుల ప్రాసలు
-విత్తనాల విజయ కుమార్,హైదరాబాద్

లేదు
కాదు
ప్రాప్తం లేనిది ఏనాడు దరికి రాదు
-కామేశ్వరి వాడ్రేవు,హైదరాబాద్

మతము
గతము
ఆమోదించడం- స్మరించడం
ఒక్కొక్కరి వ్యక్తిగత అభిమతము
-బొల్లి రామస్వామి రఘుపతి,హోసూరు

ప్రభుడు
విభుడు
దేవదేవుని ఆజ్ఞ సుపరిపాలన చేయు
శుభుడు!
-డాక్టర్ గన్నోజు శ్రీనివాసాచార్య
మహబూబ్ నగర్

విజ్ఞాపనలు
ఆజ్ఞాపనలు
రాచరికం పోయినా,
ప్రజలను వదలని భయప్రకంపనలు!
-గోగినేని రత్నాకరరావు, తెనాలి.

కక్ష
శిక్ష
దయతో శత్రువుకి సైతం
పెట్టాలి క్షమాభిక్ష
- మన్నవ సుధాకర్-విజయవాడ

బంతి
చామంతి
పూలను సిగలో ముడుచుకుని
మురిసింది ఇంతి
-యు.విజయశేఖర రెడ్డి, హైదరాబాద్

మెతుకు
బ్రతుకు
బ్రతుకు సాయం లేకపోతే
ప్రగతికి గతుకు
-ఆకెళ్ళ సూర్యనారాయణ మూర్తి
హైదరాబాద్

సమ్మోహకం!
భయానకం!
జీవినిబట్టే జీవితం- చెప్పాలంటే
కొండొకచో జహానకం!!
-ఎన్ ఆర్ తపస్వి
చెన్నై - 23(జహానకం = ప్రళయం)

ఒట్టు
తిట్టు
హామీలు విమర్శలతోనే రాజకీయాలలో
ఎక్కగలరేమో పైమెట్టు
-దా.పి.వి.రామ కుమార్-గుంటూరు

కష్టం
నష్టం
ఎదుర్కో ఆత్మవిశ్వాసంతో -విజయం
నీదే స్పష్టం.
-పట్నాల ఈశ్వరరావు విజయనగరం

రణరంగం
చదరంగం
పోరు ఏదైనా
చివరికి ఫలితాలు బహిరంగం
-కామేశ్వరి వాడ్రేవు,హైదరాబాదు

సప్తపదులు
భావజలధులు
ప్రాసతరంగాలతో శ్రుతిహితంగా
విన్పిస్తున్నారు ఎందరో శబ్దకోవిదులు
-సూర్యదేవర రవికుమార్, గుంటూరు

అప్పుడు
ఇప్పుడు
అవని మీద
ఆడపిల్ల మౌనసంద్రమేగా ఎప్పుడు
-శింగరాజు శ్రీనివాసరావు, ఒంగోలు

నేల
జ్వాల
గాలి నీరు నింగి పంచభూతాల హేల
-ఉపద్రష్ట సుబ్బలక్ష్మి,హైదరాబాద్

పిల్ల
చెల్ల
అన్నా అందించింది రామాయణం
-కవయిత్రి మొల్ల
ఉమాదేవి పోచంపల్లి గోపరాజు టెక్సాస్ ,అమెరికా

నలుగురు
ఐదుగురు
దశరథపుత్రులు పాండుసుతులు -
గుణనిధులు.దండుగ నూరుగురు.
-అచ్యుతుని రాజ్యశ్రీ ,
హైదరాబాదు

కళ్యాణిరాగం
మోహనరాగం
శృతి కలిగిన వీణలా
భార్యాభర్తల అనురాగం!
-ఆర్.ఆర్.గోగినేని,తెనాలి.

జీవిత సత్యాల ఆవిష్కరణం,
సామాజిక బ్రతుకు ఘటనల వ్యాఖ్యానం
వినూత్న లఘు కవితా ప్రక్రియ...

వివిధ కవుల సప్తపదులు

సప్తపదులు వాట్సప్ గ్రూప్ నుండి ఈ వారానికి ఎంపికయినవి

మణిపూసలు

-యన్.వి.రఘువీర్ ప్రతాప్
సెల్:9440551552.

గంజినీటిల మెతుకులు
గతిలేనట్టి బతుకులు
పయనించే దారిలోన
అడుగడుగునను గతుకులు!

ప్రజా సంక్షేమెన్నికలు
ఓటర్లకు ఎన్ని కలలు
పారదర్శక లోపాన
ప్రలోభాలనె లుకలుకలు!

ఇంద్రధనుసు విరిసింది
చంద్రవదన మురిసింది
పరవశాన ప్రకృతి
అనురాగము కురిసింది!

పెంపొందించ గనుదినం
మేధో ప్రగతి సుమవనం
సకల ప్రపంచం సైతం
నీకొ హస్తభూషణం.

జ్ఞాన మున్నది మేధలో
పెర్గును వినియోగములో
సాగరం శోధింపగ
వికాసమౌను వెలుగులో!

పాపల చిరునవ్వు హాయి
ఎదను శాంత పరిచెనోయి
భాదలను మరిపించెటి
తరుణోపాయం ఇదోయి!

పవిత్ర కాశీక్షేత్రం
పాపక్షాళన సూత్రం
తర తరాల భక్తిలో
ముక్తికి ప్రసాదమంత్రం!

ఆమే నవ్య పతాకం
చేయును నవ్వు సంతకం
కొత్త ఊపిరిని పోస్తూ
ఏమార్చునుర జాతకం!

భావసుగంధం కవిత
శిల్పశోభితం కవిత
సముద్ర గర్భంలోపలి
ఆణి ముత్యము కవిత!

మనీయేన మన బంధం
మనసులేని తనువు చందం
ఇలపై నెలా విరబూయు
మానవీయత సుగంధం!

రెక్కలొచ్చి ఎగురు పక్షి
అన్నదాతా నింపు కుక్షి
జగన్నాటకాన మన
పాత్రలే ఇందుకు సాక్షి!

ఎందుకు సరికెదవు చెట్టు
కూలును మనభవిత మెట్టు
అనర్థాన్ని స్వాగతించె
స్వార్థంబును వదిలిపెట్టు!

అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వికారాబాద్ వారం వారం నిర్వహిస్తున్న వాట్సప్ కవిసమ్మేళనంలో భాగంగా ఈ వారం 'కుటుంబం' శీర్షికలో వచ్చిన కవితల్లో మేలైనవి కొన్ని..
నిర్వాహకులు -కమలేశ్
-దోరవేటి, అనంత వ్యవస్థాపకులు

విలువ

అందమైన చిన్ని జీవితానికి
బంధాలేవి బంధుత్వాలేవి
ప్రేమలేవి అనురాగాలేవి
మాటలేవి
ఆప్యాయతల ఊటలేవి
అసలు కుటుంబం రూపేది.
ధనార్జన మోజులో పడి
తల్లిదండ్రులను గౌరవించు వారేరి
చెడు అలవాట్లకు చేరువై
జీవితాలను నాశనం చేసుకునే
పిల్లలను వీక్షిస్తూ
అవసాన దశలో వారు పడే
కష్టాల కడలికి దారేది
ప్రతి బంధానికి వారధి పైసైనపుడు
ప్రతి అనుబంధాల వారధి ఈర్ష్యైనపుడు
బంధానికి బంధమే శత్రువైనపుడు
ఉమ్మడి కుటుంబాలన్ని
చిన్నకుటుంబం
రూపమేత్తడంలో తప్పేమిటి.
ఆ రూపాన్ని చెక్కే
మనిషనే శిల్పి చేతిలో
మలచబడిన ప్రాణమున్న శిల్పాలకు
కాలక్రమేణ కుటుంబ విలువలను
పోగొట్టుకొని అందరూ ఉన్న అనథై
మిథ్యా జీవితాన్ని గడుపుతున్నాడనడంలో
తప్పు లేదు...
మనిషి మళ్ళీ
ఎప్పుడు మమకారపు
ఒడిలో పునర్జన్మెత్తి
కుటుంబ విలువలు తెలుసుకుంటాడో...
-జోరు.పవిత్ర క్రిష్ణ

కాలమహిమ

దిక్కులేనివారికి దేవుడేదిక్కు
దిక్కులెన్నున్నా ఓ దిక్కుంటూ
మనకుంటే...జీవితమే స్వర్గమయం
అదే మానవ సంబంధాల కుటుంబం
ఏకాకి బ్రతుక్కి ఎన్నోబంధాలు
అనుబంధాలు రక్తసంబంధాలు
భార్యాభర్తలు అన్నాతమ్ముళ్ళు
తోడికోడళ్ళు తల్లిదండ్రులు
ఇంకా ఎన్నో ఎన్నెన్నో ప్రేమానుబంధాలు
అనురాగబాంధవ్యాల వ్యవస్థ కుటుంబం.
కాలానుగుణంగా
ఆత్మీయతలు అల్లుకొని ఒకరికొకరై
అందరూ కలిసిమెలసి జీవించే
ఉమ్మడికుటుంబం
ఆప్యాయతల కథనం
నేటికాలానికి అన్వయించుకుంటే...
అది కల్లోమాట
నేడిది కాలమహిమ.
ఇంటిల్లిపాది కష్టపడితేనే నేడు
కుటుంబపోషణభారం కాస్త తేలిక
ఒక్కడి సంపాదన
ఒంటెద్దు బండిపయనం.
కుటుంబ కలహాలు కుంపట్లో నిప్పుకణికలై
మనుషుల మనసుల్ని దహించివేస్తాయి.
బంధాల బంధీలు కట్లుతెంచుకొని
కలతలమయమై
కరాళనృత్యాలు చేసే రోజులివి.
'ఎవరికివారే యమునాతీరే'...
అనాటికది చెప్పుకునే భాగవతం.
ఈనాడిది మనమాడుకుంటున్న 'బాగోతం'.
-అవుసలి ఆంజనేయులు

స్వర్గసీమ

అమ్మా నాన్నా యన్నయు
తమ్ముడు చిన్నాన్న చెల్లి తాతల తలపుల్!
కమ్మని మాటల లోగిలి
నిమ్మగ నాకమ్ము గృహము నీప్సితి దీర్చన్!.
నిరతము నన్యోన్యమ్ముగ
చెరియించుచు నొకరి కొకరు చేదోడవగన్
పరిమళ గంధము లద్దుచు
మరిపింతురు కష్టములను మాటల తోడన్.
తల్లీ దండ్రులు సతతము
పిల్లల కోర్కెలను దీర్చు ప్రేమలు గృహమం
దెల్లప్పుడు కొలువుండిన
చల్లగ సంసార నౌక సాగుట నిజమౌ.
కల్లా కపటమ్మెరుగని
పిల్లల మది నెరిగి సతము పెంపును జేయన్
తల్లీ దండ్రుల కష్టము
నిల్లిల్లున గాన వచ్చు నిమ్మహి లోనన్.
అలుపెరుగక గృహ మందున
పిలుపులతో నొకరి నొకరు ప్రేమామృతమున్!
పలు తెరుగులు పంచు కొనిరి
విలువల సొబగెల్ల విరిసి వేడుక లవగన్!.
-మహ్మద్ షరీఫ్,9866560527

కుటుంబం

మనసుకు నచ్చింది కోరేలోపె
కనికరించి కరుణించేది కుటుంబం
ముసురుకున్న చీకట్లను తొలగించి
కసురుకున్న చూపులను బుజ్జగించి
కమనీయతను కురిపించేది
కుటుంబం.
మానవుల మానవతను మేల్కొలిపే
మధురమైన మమతరాగలను
పంచిపెట్టె హరివిల్లు కుటుంబం.
ప్రేమ అప్యాయతలను పంచిపెట్టి
ప్రపంచానికి ఆదర్శమౌతుంది
మానవుడు సంఘజీవని
మానవళికి చాటిచెబుతుంది.
ఒంటరి జీవితం నరకప్రాయం
అందరితో కలిసి మెలసి ఉండటం
ఆనందాలు
అద్భుతాలు సృష్టించడం
కుటుంబానికే చెల్లింది.
కుటుంబం కోరుకుంటే రానిది
నిలుపుకుంటేనే ఉండేది
విడిపోయి బాధపడడం కన్న
కలిసిమెలసి ఉండి
కాపాడుకో కుటుంబాన్ని.
-రెడ్యా రాథోడ్
భాషోపాధ్యాయుడు

కుటుంబం

పచ్చని అడవి లాంటి
ఉమ్మడి కుటుంబాలు
రోడ్డు పక్కన చెట్లలా...
వేటికవే విడిపోయాయి!.
చెప్పేందుకు ఇంటి పెద్ద లేడు
వినే వాడెవడూ రాడు
ఉరుకుల పరుగుల
జీవితంలో...
ఎవరికి వారే
యమునాతీరే!!.
తాతయ్య కబుర్లు లేవు
నానమ్మ కథలు లేవు
డబ్బు సంపాదన యావలో...
అన్నదమ్ములన్న ప్రేమేలేదు !!
రావు కదా నాటి రోజులు
రావు కదా నాటి సౌఖ్యాలు
రావు రావు సుమా...
ఉమ్మడి కుటుంబ ప్రేమలు !.
కుటుంబాలు కూలిపోయె
మమతలన్నీ మాసిపోయె
కలియుగ ప్రభావమేమో...
చెట్టు కొకరు
పుట్టకొకరాయె !!
-అవుసలి వీరబ్రహ్మం
యెల్లకొండ

కుటుంబ తరువు

యీ వృక్షము భారతీయల కల్పవృక్షము
విలువల పూవుల దాల్చి
ఆత్మీయతాను బంధాల లేగొమ్మల
చిగుళ్ళతో
శాఖోపశాఖలుగా విస్తరించింది.
గాలివానకు తుఫానుకు తట్టుకొని
తలెత్తుకుని నిలబడింది
వ్యక్తిత్వ శిక్షణా కేంద్రమై
బలమైన సమాజాన్ని
తయారు చేసింది
స్వాభిమాన సాంస్కృతిక
చైతన్య స్రవంతులను ప్రవహింపజేసింది
హైందవీయ ఆధ్యాత్మిక సౌరభపు
పూదోటలను నాటింది
జాతీయ జీవన బాటలువేసింది
నైతిక విలువలతో కూడిన
పౌర నిర్మాణ కర్మాగారమయ్యింది
మానవీయ సుగుణాల సారాన్ని
పీల్చి యెదుగుతుంది
ధర్మ గ్రంథాల ధార్మిక నీతుల నీడన
తన రూపు సంతరించుకుంటుంది
సర్వజగతి కొనియాడే
కుటుంబ వ్యవస్థ మనది
దానికి సాటిరాదు లోకమున
మరో ప్రత్యామ్నాయము
కుటుంబ తరువు
దేశపు పరువు నిలబెట్టి
మధుర ఫలాల ఫలితాలు చూపెట్టు
-ఆకుల మల్లికార్జున్, 7416067335

కుటుంబం

పరమ పవిత్రము కుటుంబం
పలు దేశాలకాదర్శము
మమతానురాగాల నిలయము
నిత్యం పండుగ వాతావరణము
అమ్మ నాన్న
తోబుట్టువుల అనురాగము
తాత బామ్మల అనుభవసారము
మన బంగారు భవితకు తీరము
అమ్మంటే దేవతకు ప్రతిరూపము
నాన్నంటే నడిచే దైవము
నాన్నమ్మ చేసే గారము
తాతయ్య చెప్పే నీతి కథల పర్వము
బాబాయ్ చూపే బయటి ప్రపంచము
తెచ్చునెంతో పరిపక్వము
నేర్పునెంతో లోక జ్ఞానము
తమ్ముడు అన్నలు వదినెలు మనుమలతో
చెక్కు చెదరని ఆప్యాయతలు
నిండిన
ఆనంద మందిరము
బాధలు
సంతోషాలు పంచుకునే
ఆత్మీయ గోపురము
మనసు మమతలే
కుటుంబానికి మూలధనము
కుటుంబం నేర్పు సంస్కారము
ఇంటికి తెచ్చును పురస్కారము
కలిసుంటే కుటుంబమే
బృందావనం
-అనురాధ సురేష్

ప్రేమ పంచి చూడు

కలిసి యున్న నాడు కష్టాలు యెన్నున్న
పంచు కొనగ వచ్చు బాగుగాను
బంధములను తుంచ బాధలే మిగులును
మరచి పోకుమయ్య మానవేంద్ర
ప్రేమ పంచి చూడు భేద భావము లేక
బాధలన్ని మరిచి బాగు గాను
కష్టమెంతదైన కడుసూక్ష్మముగ తోచు
యిలను వెలిసి నట్టి యింటిలోన
-బండి మల్లికార్జున్

ఒకనాటి కుటుంబాలు

అమ్మ రొట్టెబండ నాడె గాజుల గంటు
మట్టికుండ లోని మధువు దింటు
చెట్టు పుట్ట లనక చెండ్లళ్ళ దిరిగిన
నాటి మెలపె నాకు నయముగుండె.
అపుడె పుట్టి లేగ ఎలరు గంతులు వేయ
పట్టుకోగ నేను పరుగు దీయ
యెప్పుడాట లైతె యెటులరా బతుకంటు
నాన్న తిట్టు దినమె నయముగుండె.
ఇంటి పెద్ద పైన నింపు బాధ్యత మోపి
సంతు సతియు గూడి సహకరింప
కంటి పాప వోలె కాపురాన్ని నడుపు
నాటి పెద్దరికమె నయముగుండె.
పొద్దుపొడుపు మొదలు పొద్దు గూకే దాక
సుద్దులాడు తొక్క సుతిగ నంత
దిద్దగాను చేల దిగుచు నడుము వంచె
నాటి శ్రమలె జూడ నయము గుండె.
సత్తువింత లేక సామరస్యము లేక
కంటినిండ నిదుర కాన రాక
కూలు చుండె నేడు వేల కుటుంబాలు
నాటి పొంది కేను నయముగుండె.
-మల్కనెల్లి లాల్ రెడ్డి

నేటి తత్వ గీతాన్ని

నేను నడుస్తున్న తత్వాన్ని
ఉన్నది ఉన్నట్టుగా చెప్పే
వ్యక్తిత్వాన్ని
తాత ముత్తాతల
తరాలలోనుంచి
రాలిపడ్డ వాక్యాన్ని
లోతైన తత్వాన్ని
అందరినీ ప్రేరేపించే
ప్రేమ తత్వగీతాన్ని.

సంద్రపు అలల తలలు పగిలిన
శబ్దాలలోనుంచి పుట్టిన పదాన్ని
అర్థంకాని ఎత్తుపల్లాలు మధ్య ఎగిసిపడే అర్థాన్ని
అక్షరం ముక్కతెలియని
మనసు లోతులో
సుళ్లు తిరిగి ఒళ్లువిరిగి పడిన
భావవిస్ఫోటనాన్ని
ఓ సమగ్రతతో బయటపడ్డ
వ్యక్తిత్వ తత్వాన్ని.

ఒక్కసారి కళ్ళు తెరిచిచూడండి
తత్వం యొక్క గుండె చప్పుళ్ళు ఘోష
నరనరాల్లో కొత్త ఉత్తేజాన్ని నింపే శ్వాస
ఎప్పటికైనా తత్వం
తత్వంగానే ఉంటుంది.

అనంతాన్ని తత్వంలో ముడ్చుకుంటుంది
ఓ సృజనాత్మకతను కడుపులో దాచుకుంటుంది
అందమైన అంతరంగంలో
అంతర్లీనంగా దాగిన తత్వాలు ఎన్నెన్నో
లోతైన దృష్టితోనే తత్వాన్ని చూడాలి.

ఎప్పుడంటే అప్పుడు తత్వం పుట్టదు
శ్వాసకి ఆలోచనకి రణం పుట్టినప్పుడే
మాటకి మనసుకు పోరాటం జరిగినప్పుడే
ఓ విధ్వంసంలోనే విషయం
కళ్ళు తెరిస్తేనే
మస్తిష్కం గనిలోంచే చిక్కటి తత్వం పుట్టేది
వ్యక్తిత్వం తలుపులు తెరిచేది
పదపదాన నిశబ్దంగా నిద్రిస్తుంది
ఓ సముచిత స్థానాన్ని
కల్పించుకొని లేస్తుంది.

తత్వం నిజమైన వ్యక్తిత్వం
అనిర్వచనీయ అనుభూతిని
ఇహ సౌఖ్యమునెల్లా సమకూర్చున్నాను
అన్ని పార్శ్వాలకు వెలుగునిచ్చే వినయాన్ని
పదుగురికి పదునెక్కిన కరవాలాన్ని
ఉద్యమాలకు హృదయాన్ని
మానసిక ప్రశాంతతకు నిలయాన్ని
జనాన్ని సమీకరించే చైతన్యాన్ని
అస్తమించని ఆశావాదాన్ని

అందరిలో జీవన తాత్విక
కాంతుల్ని వెలిగిస్తా
రేపటి ఉదయానికి వెలుగును నింపుతా
అన్ని బలాలు నాలోనే దళమై లేస్తా
విలపించే గుండెలకు ఓదార్పే తత్వాన్ని
ప్రశ్నించే గొంతులకు ఊపిరై నిలిచే నినాదాన్ని
ఎప్పుడూ మనది విజయకేతనమే
అందుకే తత్వంలోనే
మన వ్యక్తిత్వం దాగివుంది

-అంబటి నారాయణ
9849326801

గవ్వలు

వేలు బలపమైనది
ట్యాబ్లెట్ పలకైనది
ఆధునిక బాలిక 'అక్షరాభ్యాసం'!
పంటలు
రైతు.. రోడ్డున పడ్డారు.
ఉసురు తీసిన 'అకాలవర్షం'

-జిందం అశోక్
సెల్: 8978532225

చెట్లుంటే ప్రగతి లేదంటే అధోగతి

"తాతయ్య! తాతయ్య! మన పక్కింటి మాధురి వాళ్ల రామ చిలుకలు కొని తెచ్చుకున్నారట. నాక్కూడా కొని పెట్టవా! ఏంచక్క వాడితో ఆడుకోవచ్చు" అంటు అయిదో తరగతి చదువుతున్న మృదుల బడి నుంచి వచ్చీ రావడంతో మారాం చేస్తూ అడిగింది తన తాతయ్య రామయ్యను.

తమ ఇంటి వెనకాల ఉన్న పెరట్లో పూలమొక్కల మధ్య పెరిగిన పిచ్చిమొక్కల్ని తీసేస్తున్న పెద్దాయన "సరే నాన్నా! మనమూ తెచ్చుకుందాం. కానీ..."

"కానీ ఏంటి తాతయ్యా! నేనడిగినప్పుడల్లా ఏదో సాకుతో నన్నూరుకుండబెడతావు, కానీ కొనిచ్చించే లేదు. ఈసారి మాత్రం చిలుకల్ని తీసుకరావాల్సిందే. నేను ఊరుకునేది లేదు" అంటూ కాస్త గట్టిగానే పట్టుబట్టింది మృదుల.

మనవరాలి మొండితనానికి చిరునవ్వుతోనే జవాబిస్తూ తన చేతుల కంటిన మట్టిని కడుక్కొని "రా తల్లీ! రా! ఇంట్లో కెల్దాం" అని మనవరాలిని తీసుకొని ఇంటి అరుగు మీద కూచోబెట్టి ఆ రోజే పేపర్లో వచ్చిన 'వృక్షో రక్షతి రక్షితః' అన్న విషయం మీదొచ్చిన వార్తను చదివి వినిపించసాగాడు.

అందులోని విషయాలను వినీ విననట్టు ముభావంగా ఉంది మృదుల. మనవరాలి వాలకాన్ని ఓవైపు గమనిస్తూనే తనా వార్తను చదువుకుపోతూనే ఉన్నాడా పెద్దాయన.

"ఇవన్నీ చెప్పడం కాదు మీరన్నట్టు చెట్లు పెంచితే చిలుకలు, పక్షులు వస్తాయంటావా? నిజమేనా? అని అడిగింది కాస్త విసుగుతో మృదుల.

"అవును తప్పకొస్తాయమ్మా! మనదేశ పూర్వ అధ్యక్షులు కీ॥శే॥ ఎపిజె అబ్దుల్ కలాంగారు నివసించే వీధిలో నీవనకొన్నట్లునే కొందరు పంజరాల్లో ఉంచిన చిలుకల్ని కొని తెచ్చుకొని, వాటికి పండ్లూ పలాలు పెట్టి పెంచుకోసాగారట. ఇది తెలిసిన కలాం "స్వేచ్ఛగా తిరిగి పెరిగే ఈ రాచిలుకల్ని, మీరు పంజరంలో పెట్టారు అంటే జైల్లో పెట్టి హింసిస్తున్నారన్న మాట, ఇది పాపం. నోరు లేని జీవాలతో మీరు మానసికానందం పొందుతున్నారేమో కాని, వాటి స్వేచ్ఛా జీవితానికి భంగం కలిగిస్తున్నారు. మీరనవచ్చు మేము మంచి

ప్రకృతిలో ప్రతి జీవికి ప్రాణాధారం స్వచ్ఛమైన గాలేయని, అటువంటి గాలిని మనుషులు నేడు తమ స్వార్థం కోసం వివిధం చర్యల ద్వారా కలుషితం చేస్తున్నారు.

మంచి పళ్లు తెచ్చి వాటికి పెడ్తున్నామని, కానీ అవి భయం భయంగానే తింటున్నాయి. ఓ నెలారెన్నెళ్లు పోతే అవి పూర్తిగా బక్కచిక్కి చివరికి చచ్చిపోవచ్చు కూడా". అని వారిని వద్దని నచ్చజెప్పడానికి ప్రయత్నించాడు. వారు కలాంగారి మాట వినిపించుకోలేదు.

అయితే తనకో ఆలోచన వచ్చి తమ ఇంటి ఆవరణలో పూలూ పండ్ల చెట్లు పెంచగానే ఓ సంవత్సరం లోపలే ఏపుగా పెరిగిన చెట్ల పూల కోసం పండ్ల కోసం రాచిలుకలూ, సీతాకోక చిలుకలు, పక్షులు, తేనేటీగలు రావడం మొదటెట్టాయట. గుంపులు గుంపులుగా వచ్చే పిట్టల కిలకిలతో తమ ఇంటి ఆవరణ ఎంతో ఆహ్లాదకరంగా అయ్యిందట. కానీ అదే సంవత్సరం గడిసేసరికి రోజురోజుకూ పంజరంలోని చిలుకలు చిక్కి శల్యమై అవషాన దశ కొచ్చేశాయట.."

"తన తాతయ్య మాటల్లో కల్పించుకుంటూ పంజరంలోని చిలుకలకు ఆహారం సరిగ్గా పెట్లలేదేమో.."

"అది కాదమ్మా! ఎంత చక్కని ఆహారం పెట్టినా బిక్కుబిక్కుమని భయంతో బంధీగా పంజరంలో పెట్టడం పరోక్షంగా వాటిని హింసించినట్లే కదా!"

"అంటే పక్షుల్ని పంజరంలో పెట్టడం తప్పంటావా? తాతయ్యా..!"

"అవును మూమ్మాటికీ తప్పే. వాటిని బంధించి ఉంచడం మనం మహా పాపం చేస్తున్నట్లే లెక్క. దీనికి బదులు చెట్టూ చేమలు పెంచితే ఉభయ తారకమవుతుంది. ఒకవైపు

పక్షులు వచ్చి ఆ చెట్ల మీద గూడు కట్టుకొని నివసిస్తాయి. మరోవైపు ప్రకృతి సహజత్వాన్ని కాపాడినట్లవుతుంది. మనకు పరిశుభ్రమైన ప్రాణావాయువు పుష్కలంగా అందినట్లవుతుంది..."

"తన మాటల మధ్య కల్పించుకుంటూ అవును తాతయ్యా! మా సామాన్యశాస్త్రం టీచర్ ఈ విషయాలు కూడా చెప్పింది. ప్రకృతిలో ప్రతి జీవికి ప్రాణాధారం స్వచ్ఛమైన గాలేయని, అటువంటి గాలిని మనుషులు నేడు తమ స్వార్థం కోసం వివిధం చర్యల ద్వారా కలుషితం చేస్తున్నారు. ఆ కలుషిత గాలిని పీల్చడం వల్ల మనం శ్వాసకోశ వ్యాధులతో పాటు క్యాన్సర్లకు, గుండెజబ్బులు అలర్జీ మొదలగు రోగాలకు గురవుతున్నామని..."

"అలాగా ఇంకేమి చెప్పిందమ్మా!" అని మనుమరాల్ని ఉత్సాహపరుస్తూ అడిగాడు పెద్దాయన.

"ఇంకేం చెప్పిందంటే వాహనాలు విపరీతంగా వదిలే పొగ, ఫ్యాక్టరీలు వదిలే వ్యర్థాలు, వాడి పడేసే ప్లాస్టిక్కులు, కాల్చివేయడం వల్ల వచ్చే కార్బన్‌మోనాక్సైడ్, బొగ్గుపులుసు వాయువుల వంటి చెడు గాలులతో వాటితో మనం పీల్చే గాలి కలుషితమే గాక భూవాతావరణంలో కూడా వేడి పెరిగిపోతోంది.."

కొన్ని రకాల చెట్లు, తమ అవయవాలు అంటే కొమ్మలూ, రెమ్మలూ, ఆకులూ, పూలూ, కాండం, వేర్లు, బెరుడూ ఇలా మానవాళికి దానం చేస్తున్నాయి.

" అంతే కాదమ్మా!.. సూర్యుడి నుండి ప్రసరించే అతి నీలలోహిత కిరణాలు నేరుగా భూమ్మీద పడకుండా రక్షణ కవచంలా ఉండే ఓజోన్ పొర గాల్లో కలుస్తున్న విష కాలుష్యాల వల్ల పలుచబడి ఆ కిరణాలు జీవరాశి మీద పడి ముఖ్యంగా మనుష్యుల మీద పడడం వల్ల మనకు అనేక రోగాలకు" కారణమవుతోంది.

"దీనికి కారణమేమిటో తాతయ్య!" అని అడిగింది అనుమానంగా..

"దీనికి ప్రధాన కారణం ఆక్సిజన్‌తో పాటు చల్లని గాలులతో నీడనిచ్చే వృక్షాలూ, అడువులు దినదినాకి అంతరించిపోవడమే, దీంతో భవిష్యత్తులో మానవుని మనుగడకే ప్రమాదమేర్పడుతుంది. ఇలా కొన్ని దేశాలోల స్వచ్ఛమైన ప్రాణావాయువు దొరకక మనం పీల్చుకొనే గాలిని కూడా అమ్ముతున్నారట.."

"అంటే మనం బయట ప్రయాణాలకెల్తే పిల్టర్ నీళ్ల బాటిల్ని కొనుకున్నట్టన్న మాట.."

"అవునలాగే, నీకింకో విషయం చెప్తా విను. బాగా పెరిగిన ఒక చెట్టు తన ఆకుల ద్వారా రోజుకు దాదాపు 3 వందల లీటర్ల నీటిని గాల్లోకి ఆవిరి రూపంలో వదులుతుందట..."

"అందుకేనేమో మనం చెట్ల దగ్గర నిలబడ్తే చల్లగా అనిపిస్తుంది.."

"అవును. అంతేకాదు తన వ్రేళ్లతో భూగర్భజలాన్ని అదిమిపడ్తుంది. భూమి కోతకు గురికాకుండా ఉంచుతుంది. ఏపుగా పెరిగిన తన కొమ్మలతో గాల్లో తరలిపోతున్న వర్షపు మేఘాలడ్డుకొని వర్షం అధికంగా కురిసేటట్టు చేస్తాయి."

'అవును ఏపుగా పెరిగిన చెట్ల దగ్గర,. చిన్న చిన్న గుట్టల దగ్గర వర్షమెక్కువ కురుస్తుంది అందుకేనా" అని అనుమానంగ అడుగుతుంటే

"అవును, ఇంతేనా కొన్ని రకాల చెట్లు, తమ అవయవాలు అంటే కొమ్మలూ, రెమ్మలూ, ఆకులూ, పూలూ, కాండం, వేర్లు, బెరుడూ ఇలా మానవాళికి దానం చేస్తున్నాయి. ఇవన్నీ ఔషధాలుగా ఉపయోగపడ్తాయి. అంతేకాదు ప్రకృతి సమతుల్యాన్ని కాపాడే వివిధ రకాల జంతుజాలం, పశుపక్షాదులు, క్రిమి కీటకాలూ, మొదలగు వాటికి ఆవాసమై నిలబడ్తాయి ఈ వృక్షాలు. మనకెవరైనా చిన్న సహాయం చేస్తే థ్యాంక్స్ అని చెప్తాం. అలాంఇది మనందరికీ కల్పవృక్షంలా ఎల్లవేళలా తోడూ, నీడై నిలుస్తున్న మొక్కలనూ, చెట్లకూ మనం కృతజ్ఞతలు చెప్పాలంటే మనం ప్రతి ఒక్కరం మన కనుకూలమైన చోట అంటే పెరట్లలో, రోడ్లకిరువైపులా, చేను గట్ల మీద, ఇలా ఎక్కడ ఖాళీ జాగా ఉందో అక్కడ కనీసం మూడు, నాలుగు మొక్కలు నాటి వాటికి నీరూ ఎరువిచ్చి పెంచి పెద్ద చేసి వృక్షాభివృద్ధిని చేసే బాధ్యత తీసుకుని మనమందరం ప్రతిజ్ఞ చేయాలి"

"అవునవును, మా సాంఘీక శాస్త్ర పాఠంలో అశోక చక్రవర్తి ఆ కాలంలో రోడ్లకిరువైపులా మొక్కలు నాటించి వృక్ష సంపదను అభివృద్ధి చేశారని మా మేడం చెప్పారు".

"అవునమ్మా! అందుకే మన పెరట్లో, గత వారమే మొక్కలు నాటాను. అవి ఇంకో నెల రోజులవుతే పూలు పూస్తాయి దాంతో మన పెరట్లోకి రంగురంగుల సీతాకోక చిలుకలొస్తాయి. ఆ తర్వాత మనం పెట్టిన సీతాఫలం, జామ, రేగు పండ్లు కాస్తాయి. వాటిని తినడానికి నీవనుకున్నట్లు వివిధ పక్షులతో పాటు రామచిలుకలు కూడా వస్తాయి. వాటిని చూసి నీవెంతో సంబర పడిపోతావో తెల్సా!"

"అలాగా"! సంతోషంతో చప్పట్లుకొడ్తూ ఎగిరి గంతులేస్తూ "తాతయ్యా! నీవన్నట్లు మాధురీ వాళ్లు తెచ్చిన చిలుకలు పది రోజుల కింద తెచ్చినప్పుడున్నట్టు ఇప్పుడంత బొద్దుగా లేవూ హుషారుగా కూడా లేవు.."

"అంతేకాదు తల్లీ!" ఇంకొన్నాళ్లు పోతే బెంగతో బక్కచిక్కి చచ్చిపోవచ్చు కూడా.."

"ఓ అలాగా! అట్లైతే మనం కొనుక్కోవద్దు తాతయ్యా! ఏం చక్కా మన పెరటి మొక్కలనే పెంచి పెద్ద చేస్తే అటు ప్రకృతిని స్వచ్ఛంగా ఉండొచ్చు ఇటు చిలుకలు, కోయిలలూ పక్షులను రాబట్టుకోవచ్చు కదా! తాతయ్యా..."

"అవున్రా! నీవనుకున్నట్లు మరో కొన్ని రోజుల్లో నీ కోరిక నెరవేరుతుంది. మన పెరట్లో పచ్చదనంతో, స్వచ్ఛమైన చల్లని ప్రాణావాయువుతో మనం సేద తీర్చుకోవచ్చు. నీ మిత్రులకు చెప్పి వారి పెరటి ఆవరణలో కూడా పూలమొక్కలూ, పళ్ల మొక్కలూ పెంచుతూ భూ వాతావరణం చల్లగాలులతో విహరించే విధంగా కృషి చేయాలని చెప్పవమ్మా!"

"అవును చెప్తాను తాతయ్యా! ఇన్నాళ్లు నాకు తెలువక పంజరంతో కూడిన చిలుకలు కావలని, మారాం చేసి మిమ్మల్ని ఇబ్బంది పెట్టాను, మా మిత్రులందరికీ చెప్తాను మన వీధే కాదు, మన ఊరంతా చెట్లూ చేమలతో పక్షుల కిలకిలలతో

వాహనాలు విపరీతంగా వదిలే పొగ, ఫ్యాక్టరీలు వదిలే వ్యర్థాలు, వాడి పడేసే ప్లాస్టిక్కులు, కాల్చివేయడం వల్ల వచ్చే కార్బన్‌మోనాక్సైడ్, బొగ్గుపులుసు వాయువుల వంటి చెడు గాలులతో వాటితో మనం పీల్చే గాలి కలుషితమే గాక భూవాతావరణంలో కూడా వేడి పెరిగిపోతోంది.."

మారుమోగాలని..."

"అందుకే మన రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రతి ఊర్లో, ప్రతి నగరంలో ప్రకృతి వనాలు పెంచాలని చేపట్టి మన రాష్ట్రాన్ని, పచ్చదనంతో పరవశింజేయబూనింది. నీవింత తొందరగా నా మాట విన్నందుకు నేనెంతో సంబరపడ్తునమ్మా!.." అంటూ మృదులను తన దగ్గరికి తీసుకుని నుదుటి మీద ఆప్యాయతతో ముద్దాడాడు పెద్దాయ. "అవును తాతయ్యా! 'చెట్లుంటే ప్రగతి- లేదంటె అధోగతి' అని అంటుంటారు అందుకేనేమో" అంది మృదుల

నీతి: అందుకే వృక్షో రక్షతి రక్షితః అని అన్నారు పెద్దలు.

ఊరంతా వనం! ఆరోగ్యంగా మనం
చెట్లు నరుకుట వద్దు-
చెట్లు పెంచుటే ముద్దు.

-దారం గంగాధర్
సెల్:9848384777

ఎంతెంత దూరం శానా శానా దూరం

ఉదుము పట్టుకే ఉషోదయం
ఉక్కుమనిషి కే మహోదయం
మానవత్వానికే శుభోదయం-

ఏదీ ఎలా జరగుతుందో అలాగే కానీ..
అనే నిరాశా జీవులకు
పరాన్నభుక్కులకు, దరిచేరదు
ఉషోదయం-

నల్లజాతి సూర్యుడు నెల్సన్ మండేలా
సాధించిన మానవీయ విజయాల

నవోదయం-

పరిపూర్ణతకు వీలులేని
వికృత వ్యవస్థీకృత గందరగోళంలో
క్షణక్షణం అవమానాలతో
భగభగ మండిన
తెలంగాణ యోధుని సాహసానికి
సింహాసన మహాద్వారం ఆహ్వానం-

ఈడుపు కాలు
ఏడుపు ముఖాలకు
మాటకారితనంతో మభ్యపెట్టడం
కపటి కుటిలమంత్ర కుతంత్రాల
శకుని మామలకు
ఎంతెంత దూరం శానా శానా దూరం-

నిక్కచ్చితనంతో నిష్కపట వాగ్ధాటి
వినూత్న ఉషోదయ చిహ్నాలకు
శానా శానా దూరం-

దొంగైనా దొరైనా ఆ వ్యక్తితో పోల్చితే
మొక్కవోని క్రియాశీలుడికే
కట్టిరి వీరకంకణం-

మకుటాయమాన రామాయణ
సృజనకారుడు
వాల్మీకే తార్కాణం-

కర్రలు కొట్టేవాడి కుమారుడు అబ్రహం లింకన్ కే
అమెరికా అధ్యక్షపీఠ ఆరోహణా వైభవం-

శతాబ్దాల కుల కుంపట్ల
చిడతలు ఉడుతలు పిడతలు
మిడతల నడతలు-

పూజార్ల గొడుగుల్లో చేరి
చిరుతపులులై
చెదపురుగులై
రంగుల ఊసరవెల్లులై
జాతి విధ్వంసానికి
కారణభూతాలవుతూంటే-
బడిలో గుడిలో నదిలో?
నిలువనీడ కరువై
ఆ పసిబాలుడు
క్షరంలేని అక్షరం నమ్మివిద్యతో
భయానక సంఘ పయోనిధి దాటి
విశ్వ దిగంతాలు అధిగమించిన పగడం
అంబేద్కరే ఇందుకు సాక్ష్యం-
జోహాన్స్ బర్గ్ విషాద ఉదంతం పిదప
చేతి కర్ర చేతబట్టి
జాతిని వడి వడి నడకలతో
సాతంత్ర్య పోరాట పటిమ నేర్పిన
ఆ దీపధారి మహాత్ముని
నిస్వార్థ ప్రజ్వలనకే ఉషోదయం-
వొట్టొట్టి మాటల పేకమేడలు
గాలిలో ఇంద్రధనుస్సులా క్షణికం
శాస్త్రీయ శస్త్ర పరిశోధనా ప్రక్షాళనతో
నిజం నిజం తెల తెల వారిన ఉషోదయం
మహోన్నత మహోత్సవ మహోదయం కావాలంటే
శాంతి కపోతాల పతాకం ఎగరాలంటే
శ్రమైక్య జీవన సౌందర్యమే నాందీ వాచకం-
ఆ క్షణమే ముంగిట్లో ఉజ్జ్వలించు
ఉషోదయ తొలి రవికిరణం
ఆనాడే మహోదయం శుభోదయం
సామాన్యుడే కావొచ్చు సర్వోన్నతుడు-
సాగరా.. సాగరాన్నే ఎదురీది
మహోద్రిక్త తరంగలా అగ్నినేత్రుడవై
స్వచ్ఛమైన స్వేచ్ఛా గీత ఉషోదయానికి
స్వాగతం పలకరా
ఈ ప్రపంచాన్నే ప్రకంపించి విస్తుపోయాలా
జ్వాజ్వల్యమానంగా
నీదైన కరదీపిక
సృష్టించరా సోదరా

-పత్తి సుమతి
9108521585

సకల కళలకు ప్రభుత్వ ప్రోత్సాహం

జానపద కళలకు, సంప్రదాయాలకు తెలంగాణ పెట్టని కోట అనీ, తెలంగాణ సమాజంలోనే కళాకారులను గౌరవించే తత్వం ఉందనీ, తెలంగాణ ప్రజలు అనాది జీవన కళలను నిరంతరం కాపాడుకుంటూ వస్తున్నారని ఎక్సైజ్ ప్రోహిబిషన్, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖా మాత్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణలోని ఆశ్రిత కులాలలో అత్యున్నత కళా ప్రతిభ, సాంస్కృతిక విశిష్టత దాగి ఉందని, అలాంటి కళాకారులలో వైష్ణవతత్వాన్ని ప్రపం చానికి చాటి చెప్పే మిత అయ్యల్ వార్లు ఒకరని ఆయన అన్నారు. డా. ఆవాల వీణ రచనలో భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించిన 'మిత అయ్యల్ వార్లు' పుస్తకాన్ని ఈ రోజు సెక్రెటేరియట్‌లో ఆవిష్కరించిన ఆయన, భవిష్యత్ లో అన్ని రకాల ఆశ్రిత కులాల కళారూపాలు, జానపద కళలకు సంబంధించిన విశేషాలను సేకరించి ప్రచురిస్తామని అన్నారు. తెలంగాణలో ఉన్న సమస్త జానపద, గిరిజన, గ్రామీణ వృత్తికళా రూపాలను, హైదారాబాద్ దక్కనీ, శాస్త్రీయ సంప్రదాయ కళారూపాలను, సాహిత్యాన్ని, చరిత్ర రచనను ప్రోత్సహించే దిశగా మరిన్ని చర్యలు చేపడతామని, సకల కళలకు శాశ్వతత్వాన్ని చేకూర్చే దిశగా డాక్యుమెంటేషన్ చేస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా॥మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అందాల నెలవంకా దిగి చూడవా నేల వంక
నీకన్నా ఎంతో అందమైనది నా గోరువంక
వెన్నెల తునకా కిందికి వచ్చేయవా మా వంక
నీకన్నా ఎంతో చక్కనైనది నా చిన్నారి నడక
నేలలోని మొలకా బయటకు రావా వెలుగువంక
నీకన్నా ఎంతో పచ్చనైనది నా చిట్టి చిలక

-డా॥కందేపి రాణీప్రసాద్
98661 60378

పుస్తక సమీక్ష

దైవానికి దివ్య నివేదన

Poetry becomes a revelation aid incentation (మంత్రం) that flashes open the inner reality అంటారు బ్రిటిష్ కవి మరియు తత్వవేత్త T.S ఇలియట్.

ప్రతి మనిషిలోనూ ప్రేమ ఉండి తీరుతుంది. అది భౌతికమైనది కావచ్చును. చర్మ చక్షువును అగుపించని లోకాతీతమైన అభౌతికమైన ప్రేమ కావచ్చును. మొదటి రకపు ప్రేమ ఆ వ్యక్తితోనే అంతమవుతుంది. రెండవ రకమైన ఆరాధన లేదా devotion ఎల్లకాలము నిలచి ఉంటుంది. పరిపూర్ణత సిద్ధిస్తుంది.

త్యాగయ్య రామదాసు మీరా, కబీరులాంటి మహా పురుషులు తమ ప్రేమను భగవంతునికి పైకి మళ్ళించి చిరస్మరణీయులయ్యారు.

ఈ వచన కవిత చరణాలు గమనిద్దాం.

"ప్రభూ!/ నా ఊహల జగతిని/ ఏ ప్రయత్నం లేకుండా/ సుగంధానివై ఉత్తేజపరుస్తారు/ అడగకనే/ నా ఎద పూదోటని/ వసంత సమీరంలా స్పృశిస్తావు!"

మరికొన్ని చరణాలు గమనిద్దాం.

"ప్రభూ!' నా మనసులో తిష్టవేసిన/ ఏకైక తాప తప్తకోరిక/ నిను దర్శించి తీరాలని"

ఇవి, భారతదేశపు మొట్టమొదటి నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ టాగోర్ రచించిన 'గీతాంజలి'లోని చరణాలన్న భ్రమ కలుగుతుంది.

కాని, కావు. ఇవి కవి, విద్యావేత్త, సామాజిక కార్యకర్త డా॥ ఈటెల సమ్మన్న "సత్య దర్శనం"లోని పంక్తులు.

ఆర్తి, ఆవేదన, సహానుభూతిలోంచి జనించిన ఆవేదనకు అక్షర రూపం.

'అక్షర హారతి' 'సిరిమువ్వలు', 'కొన్ని కన్నీటి చుక్కలు' 'అంతఃప్రయాణం', 'అమృత తత్వం', 'చింతన' రచనల అనంతరం సమ్మన్నగారు పూర్తిగా భగవంతునిపై తన అకుంఠిత ప్రేమను ప్రకటిస్తున్నారు "సత్యదర్శనం" అన్న ప్రస్తుత కవితా సంపుటిలో.

కన్న కొడుకు కారు ప్రమాదంలో పిన్న వయసులోనే మరణిస్తే.. జీవనయానంలో ఏది శాశ్వతమో, ఏది నశ్వరమో తెలుసుకున్న ఒక తత్వవేత్త కలం నుండి జాలువారిన ఆవేదన ఇది.

ప్రతులకు:
డ్రా॥ సమ్మన్న ఈటెల
207, సిరి రెసిడెన్సీ
స్ట్రీట్ నెం.2, తార్నాక
హైదరాబాద్-17
సెల్: 9885238654

"నా మదిలో నీ స్పర్శ/ శృతిలయల మిళితమై/ జీవనరాగమై/ స్వరాభిషేకమై/ లయబద్ధమై/ కొనసాగుతూంటే" అంటూ బాహ్య పూజలేల' అని నిరసిస్తారు సమ్మన్న.

అయితే- వీరి ఎరిక, ప్రేమ, భక్తి, ఆరాధన, ఆనందం ఉద్వేగం ఉద్రేకం- ఏదైనా అదుపులో ఉండటమే మేలు అంటారు. వీరి ఈ ఎరిక, ఆత్మ పరిశ్వత, పాఠకుని హృదయానికి "ప్రత్యూషపవంలా, సుగంధ స్పర్శలా"తాకుతుంది.

Abbe Bremond అనే ఆంగ్ల విమర్శకుడు గీతాంజలి గురించి చెప్పినట్లు ఇది Pure Poetry in Prayer form. వీరికి Death is not fear. పరహితమే పరమార్థంగా/ సమాజంలో ఛిద్రమౌతున్న/ బ్రతుకులను ఉద్ధరించుటే" తన కర్తవ్యమని నమ్మి త్రికరణశుద్ధిగా ఆచరిస్తున్న వీరికి Human soul ins temple of god. అర్హులకు, అన్నార్తులకు వృద్ధులకు చివరకు మరణించిన వారికి సద్గతి 'ప్రాప్తించ టానికి కూడా ప్రాకులాడే ధన్యజీవి.

రవీంద్రుని 'గీతాంజలి' ప్రథమంలో 2010 బెంగాళీ బాష వ్రాయబడింది. 2012లో ఇంగ్లీషులోకి తర్జుమా చేయబడ్డాకే ప్రపంచానికి తెలిసి నోబెల్ పురస్కారాన్ని తెచ్చిపెట్టింది. అందుకే సమ్మన్నగారి సత్యదర్శనం ఇతర భాషల్లోకి ముఖ్యంగా ఆంగ్లభాషలోకి అనువాదం కావాలి. అంతటి స్థాయి కలదీ 'సత్యదర్శనం'. తెలుగు వాడిగా పుట్టటం మన అదృష్టం. కాని ఇంగ్లీషు, ఫ్రెంచి భాషల్లో అయితే వీరికి మరింత కీర్తి ప్రతిష్ఠలు దక్కేవి.

నాటి టి.యస్. ఇలియట్, ఈట్స్, నేటి మయా ఏంజిలో సరసన నిలవగల కవిత్వమిది. రచయితకు అభినందనలు.



- కూర చిదంబరం
సెల్: 8639338675

కొత్త ఆశలు సరికొత్త ఆశయాలే దశ దిశ కావాలి

కొత్త ఆశలు ఆకాంక్షలు
సరికొత్త ఆశయాలు
ఉప్పొంగే ఉత్సాహంతో
నూతన వత్సరంలో
వేసే ప్రతి అడుగు
ప్రగతి పథం కావాలి
పురోగతికి బాట కావాలి
వృద్ధికి అభివృద్ధికి
పునాది కావాలి
అంకితభావం సంకల్పశక్తి
విజయాల సాధనకు ఆయుధం కావాలి
నైపుణ్యం సృజన మేళవింపుతో
దేశ సంపదను సౌభాగ్యాన్ని పెంచాలి
సామాజిక ఆర్థిక సమతా
సాంఘీక ఆర్థిక పంపణీ న్యాయం సిద్ధించి
పేదరికం నిరుద్యోగం ఆర్థిక దోపిడి
లింగ వివక్ష సమాన హక్కులు సమాన వేతనలు
బాలకార్మిక వ్యవస్థ
వుమెన్ ట్రాఫికింగ్ అంతరించాలి
అభివృద్ధి ఫలాలు సామాన్యునికి చేరువ కావాలి
మహిళా యువత సాధికారిత సాధనలో
ప్రభుత్వం పౌర సమాజ భాగస్వామ్యం పెరగాలి
ఆత్మీయత అనురాగాల
మేళవింపుతో
అనుబంధాలు వికసించాలి
మమత మానవీయత కేంద్రంగా
కుటుంబ వ్యవస్థ బలపడాలి
మనోధైర్యంతో ముందడుగు వేసే
మనో వైఖరి ఉద్దీపనతో
మానవ వనరుల వికాసంసిద్ధించాలి
సహనం సమన్వయం సంఘీభావం అవగాహన
సాధనాలుగా నిత్య సంతోషం
సంతృప్తి సమాజ జీవన శైలి కావాలి
సంకల్ప శక్తితో
జాతి శక్తి సామర్థ్యాలు ఇనుమడించాలి
ఉన్నత జీవన ప్రమాణాలతో
మెరుగైన సమాజం నిర్మాణం తో
విశ్వంలో
"భారత్ ను అగ్రస్తాయికి" చేర్చాలి

-నేదునూరి కనకయ్య
9440245771

బంజారా నానీలు

తండాను మాత్రమే చూసి
ఆగిపోకు
గుండెలోకి చూడు
అది గాయాల గూడు.

పంచుకోవడానికి
భూములెక్కడున్నాయి?
కష్టాలూ
కడగండ్లు తప్ప

-డా॥ సూర్యాధనంజయ్
సెల్:9849104187

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1028వ రోజు 'పరివర్తన' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'పరివర్తన' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా సమర్పిస్తున్నాం.

-సంపాదకులు

ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు
9441046839

అమలిన మార్పు

జననం సూర్యోదయం
మరణం పడమటి సంధ్యారాగం
నడిమి జీవితం కడలి కెరటాల సవ్వడి.
మనసుకు కందీలగా వెలుగు మాటే
పొగబారనీకు మనసును
పొలబారనీకు నడవడిని
అలవికాని కోరికలతో మాటతిప్పకు
నమ్మిన వారిని నడిమిట్లో ముంచకు.
జారుడు మాటతో లాభాలు దండిగానే
మనస్సాక్షి మాత్రం నిత్యం దండించేను.
జానెడు పొట్టకు పట్టెడన్నమేగా
ఈ దేహానికి నిలువెత్తు బట్ట చాలుగా
నీడకు గూడు పర్ణశాలైనా మేలేగా.
ఏలనో
ఏలికలంతా భూగ్రహం నిండా
పరచుకోవాలనీ భూమాశకు వశం
ధనరాశులు కొల్లగొట్టాలనీ
ప్రతీ జీవికి దురాశల కొక్కెం.
తరం తరంగంలా మారు
చోటివ్వూ వెలుగులకు నీ పేరు.
ముదమారగా మతిని శృతిజేసి
ముద్దబంతి పువ్వులా జతగలిసి
పత్రహరితమై పరుచుకో
చరిత్రకు సజీవ సాక్ష్యంగా నడచుకో.
ఏదీ నీవెంత కోరినా నీతో రాదు
ఏమార్చి దోచినది ఏమౌనో తెలియదు.
కాలానికి పున్నమై నడిస్తేనే బాగు
అహం హింసల కుబుసం విడిస్తే మేలు.
పరివర్తన పూల పరిమళమై వ్యాపిస్తే
దోషరహితమైన జీవనమే హాయి హాయి.

– ఏడెల్లి రాములు

మార్పు

మార్పు
మనిషికి సహజమే
అది సమాజ హితవు
మన హితవుకైతే మరీ మంచిది
తప్పు చెయ్యటం మానవ నైజం
తప్పుని తప్పని తెలుసుకుని
తిరిగి చెయ్యక పోవటమే పరివర్తన
పశ్చాత్తాపంతో
తప్పు ఒప్పుకాదు
పరివర్తనతో తప్పు జరగదు
జీవితంలో అన్నీ కోల్పోకముందే
పరివర్తన చెందితే
మిగిలిన జీవితం
ఆనందమయమే కదా
ఆనందమయజీవితానికి
నడత పరివర్తన ప్రధానం.

–మోటూరి శాంతకుమారి

మార్పు

నడవడికలో
కనిపించిందంటే మెరుపు
మానసిక ప్రవృత్తిలో
వచ్చిందంటే మార్పు
అది మనలో వచ్చిన
పరివర్తనకు గుర్తు
మంచి మార్పుకే అది రివాజు.
సజ్జనులను దుర్జనులుగా
దుర్జనులను సజ్జనులుగా
మార్చేవి
పరిసరాలు, పరిస్థితులు
మంచిదైనా పెంపకం
స్నేహితులు సన్నిహితుల ప్రభావం
ప్రవర్తనలో పరివర్తన కారణం.
ఆధ్యాత్మిక ప్రసంగాలు
అవధూతల ప్రవచనాలు
గురువుల హిత బోధలు
మహర్షుల మంచి మాటలు
పెద్దల ప్రేమ పలుకులు
కళ్ల ముందు ఘటనలు
అనుభవించిన కఠిన శిక్షలు
దుర్జనులలో పరివర్తన కారణాలు.
బోయవాని వాల్మీకిగా
మార్చె నారద పలుకులు
కసాయి కక్కుని భక్తునిగ
మార్చె బ్రహ్మం గారి బోధలు
శుభసూచకం పరివర్తనం
వ్యక్తిగత వృద్ధికి శ్రీకారం
సమాజ శ్రేయస్సుకు సంకేతం.

–జె.వి.కుమార్ చేపూరి

మంచి మార్పులు

సూర్యోదయం మొదలు
వెలుగు కిరణ సముదాయం లో
పరివర్తనలు
మానవ జీవితంపై
వింత విచిత్ర
మార్పులు చేర్పులు
జీవితంలో ప్రతి దశలో
ఎన్నో వర్తనాలు
పరివర్తనలు కూడా
విద్య ఉపాధి అవకాశాలు అన్ని
వింత వింత పరివర్తనకు చేరువ
మనిషి కి మాత్రం
కొన్ని కుటుంబాలలో
అనుబంధాలు
ఆత్మీయతలు
అనురాగం లో
మంచి గా మారి
కుటుంబ పోషణలో
భాధ్యతగా ఉండాలి
పెద్దల అభిప్రాయానికి
విలువ ఇచ్చి
గౌరవించే
పరివర్తన కోసం నేడు ఎందరో
ఎదురు చూపులు చూస్తున్నారు
ప్రపంచ ధోరణులు ఎన్ని రకాలో
పరివర్తనలూ అవసరమే.

–నారుమంచి వాణీ ప్రభాకరి

గణనీయమైన మార్పు

సాంగత్య దోషం
ఎదిగిన పరిస్థితులు
స్నేహ సౌరభాలు
మనోభావాలు.
వెరిసి మారుస్తాయి జీవిత
సరళి
చిరుగాలికి
మరుమల్లెల తావబ్బినట్టు
సుగంధాల పరిమళాలు
వ్యాపించినట్టు.
మంచి సాంగత్యం
సరిదిద్దుతుంది సకలం
ఇది నిజం!
మనోభావాలు, బలహీనతలు
ఎదగుదలకు నిరోధాలు.
కొద్ది జ్ఞానంతో
చిరుకీటకమేలదా పృథ్విని
చిటికెడు జ్ఞానం
మార్చు జీవిత గమనం !!
మనమనసు
విశాల దృక్పథంతో
నైతికత నిలుపుకొంటే
ఎల్లలు ఎక్కడ?.
మంచి చెడుల బేరీజులో
మంచి విలువ పెంచి
మంచికే పట్టం కడితే
స్వర్గతుల్యం జీవితం
ఆలోచనా విధానం.
సక్రమమైన చైతన్యం
స్వర్గబాట తొక్కు
నిలువ నీడ లేని ఒంటరి
జగమేలినట్లు
మంచి ఆలోచన
స్నేహం
పెంపకం
జీవితానికి ఆలంబన
స్వర్గతుల్యం!
కాంతిపుంజాల్లా వ్యాప్తి.
ప్రయత్నం
మానవ సహజం
ద్విగుణీకృతం
అవక తప్పదు మన ప్రగతి !!!.

–కె.కె.తాయారు

కరువైన పరివర్తనం

ప్రకృతి ఒడినుండి
మెరుస్తున్న చినుకులు
నేలరాలే సమయానికి
ఎంతో మార్పు
కానీ..
కొన్ని హృదయాలు
ఎప్పుడు పరివర్తనం
చెందుతాయో ఏమో!.
క్షణికావేశం మిగిల్చిన బాధ
గడ్డిపరకలపై నిలిచిన
మంచుబిందువులది
రాత్రంతా
వెన్నెల వెలుతురులో
సేదదీరినా గాని
తన మెరుపులన్నీ
తెల్లవారక ముందే
రాలిపోయాయని
అయినా
పట్టు జార్చుకున్న
గడ్డిపరకల వేదన కూడా
అంతా ఇంతా కాదు
మంచులోనే కరిగే జీవితమైనా
అదృశ్యమయ్యే వేళ
తనదైన కలల పరంపర
అణువణువును వదిలిస్తుంటే
ఆ అడవి పూతంతా
పొగమంచులో
కొట్టుకుపోవడమే కదా!.
మనకందరికీ తెలుసు
ఏళ్ల తరబడి
పాతుకుపోయిన

పరిపరి విధాల పాకులాడినా
పనికి రాని మార్గాల్లో దేవులాడినా
ప్రజోపయోగం పరిరక్షించాలి
నలుగురికి నడక నడవడిక నేర్పాలి
ఆశలెరుగని వికారాకారం
ఆశయమెరుగని భావి జీవితం
వింత జగతిలో విడ్డూరం
అయినా ఆగని పోరాటం
ఆకులలములే ఆహారం.

ససేమిరా

పరివర్తన లేని
మార్పు లేని
మొండి శిఖండి అంటుజాడ్యం
వాట్సప్ గ్రూపుల్లో చేస్తోంది నర్తనం
వద్దన్నా విన్పించుకోని
బుద్ధి ఎలుక తోలు
ఏడాది ఉతుకుడే
చెప్పి చెప్పీ కంఠశోష
మొండివాడు రాజుకన్న బలవంతుడు.
నారదుని ఉపదేశం తో
మరమరా మంత్రంతో
రామాయణ ఆవిర్భావం
రావణుని అహంకారంతో లంకనాశనం.
కళింగ యుద్ధం లో
రక్తపాతంతో
అశోకుని లో పరివర్తన
బుద్ధుని చిర్నవ్వుతో
అంగుళీమాలుడిలో పెనుమార్పు.
సామదానభేద దండోపాయాలతో
ఇంట్లో బడిలో తేగలం మార్పు
ఆదిలోనే కనిపెట్టి
మందువేయకుంటే సర్వనాశనం.
జైల్లో ఖైదీలకు చదువు
వృత్తి విద్యలతో
వారి జీవితాల మార్పు
కానీ
చట్టసభల్లో నోటి దురుసు
వాకౌట్లు
జనాలపై చెడు ప్రభావం
కుక్క తోక వంకర లా
గందరగోళం ఆగమాగం
మార్పు
పరివర్తన
మన మాట నడతలో లేకుంటే
మనిషి అన్న పదానికే అవమానం
ఇదే ఇంటా బైటా
జరుగుతున్నకథాకళి
గట్టిగా మొట్టితేకానీ
వినని రెటమతం
ఎవరికి వారే
ఆత్మ పరిశీలన తో
సాగకపోతే
పోరునష్టం –పొందులాభం?!.

–ఎ.రాజ్యశ్రీ

ఏదైనా జరగొచ్చు..

మానవ అంతరంగం
మరో జన్మ ఎత్తడం
అనుభవించిన గతానికి
భిన్నంగా మారడం.
తాను చేసిందే సత్యమనీ
తనకంతా తెలుసనుకునే స్థితి దాటి
ఎంతో నేర్చుకోవాలనే
జిజ్ఞాస పుట్టించొచ్చు.
రాక్షస ప్రవృత్తి మరిచి
దైవత్వం వైపు అడుగులేయించొచ్చు
అంతా నేనే నుండి
అందరిలో నేనొక్కడిననే భావన
పెరగొచ్చు.
ఏ సంఘటనో
ఎవరో చెప్పిన మాటనో
ఎక్కడో చూసిన దృశ్యమో
చదివిన పుస్తకంలోని
ఏదో ఒక పేజీనో
ప్రేరణ ఏదైనాకావచ్చు
ఆత్మ పరిశీలన జరగవచ్చు.
అప్పటివరకు తనేమిటీ?
తాను చేస్తున్నదేమిటి? అని
అంతరంగాన్ని కవ్వంతో చిలికి
తనలోని మరో కోణాన్ని
ఆవిష్కరించొచ్చు.
కత్తికి రెండువైపులా పదునే అన్నట్లు
ఒక స్థితి నుండి
మరో స్థాయికి చేరొచ్చు
జరిగే మార్పు
మంచికైనా చెడుకైనా
దారి తీయొచ్చు.
దైవంగా మారొచ్చు
దైవాంశ సంభూతుడు
నరహంతకుడు కావొచ్చు.
బోయ వాల్మీకి గా మారొచ్చు
రాముడు పరుశరాముడవ్వొచ్చు.
ఏమార్పుకైనా
ఏదో ఒక బలమైన
కారణం ఉండొచ్చు
అదే అందరికీ వర్తించక పోవచ్చు.

–గుర్రాల వేంకటేశ్వర్లు

పరివర్తన లేని జీవితాలు

పుట్టుకతో
ఎవరూ చెడ్డవారు కాదు
పరిస్థితుల ప్రభావంతో
తప్పని తెలిసినా
తప్పించుకోలేని పరిస్థితుల్లో
తప్పని తెలిసినా
ధర్మం కాదని అనిపించినా
మనస్సు వద్దని వారిస్తున్నా
మోసాలు నేరాలు చేసిన మనిషి
యుద్ధాలతో
ఆస్తి ప్రాణ నష్టాలకు చలించి
పరివర్తన చెందిన
సామ్రాట్ అశోక చక్రవర్తిలా
మనసు మార్చుకొని
ధర్మంగా జీవిద్దామనే నిర్ణయాన్ని
తప్పులెంచక మెచ్చుకోవలసిందే.
మోసాలతో
అక్రమాలతో
హత్యలతో
వేలకోట్లు సంపాదించినా
తృప్తి లేని జీవులనేమందాం
ప్రజాసేవే లక్ష్యంగా
పనిచేయాల్సిన రాజకీయ నాయకులు
సాత్విక జీవనం
గడపాల్సిన సన్యాసులు
వారి ఆగడాలను
చూసీ చూడనట్లుండే అధికారులు
వక్రమార్గంలోనే
జీవిత పర్యంతం గడుపుతుంటే
పరివర్తన లేని జీవితాలకు
పనిష్మెంట్ ఎప్పుడిద్దాం
నీతి నిజాయితీ లేని వారి జీవితాలను
ఎప్పుడు నిలదీద్దాం?!
ఎలా శిక్షిద్దాం?!.

–నాగిరెడ్డి అరుణజ్యోతి

వేర్లతో సహా తుడిచిపెట్టి
ఎప్పటికప్పుడు
అప్డేట్ అవడం తెలిసిన
సోయగాల
ప్రకృతి అందం సాహసం
అయినా
ఈ సందడంతా ఎప్పుడూ ఉండేదే
రామం లేని తన పయనంలో
పరివర్తనం ఎప్పుడూ సహజమే
కానీ
ఉన్న చిక్కంతా మనసుతోటే.
నమ్మకం లేనిచోట
ఆకాశంలో వెలుగున్నంత సేపు
చీకటి విస్తరిస్తుందనీ
మంచుబిందువే
క్షణికమని గుర్తించదు
అందనంత దూరంలో
మొలిచిన హరివిల్లు రంగుల్ని
రాశులుగా పోసి
పులుముకున్న సీతాకోకచిలుకల
రెపరెపల చాటున
దాగిన మర్మమెంతో గానీ
మనసు కిటికీ లోపల వికసించే
నాజూకైన మొగ్గల వసంతమంతా
కూడా తక్కువేమీ కాదు.
అయినా
చిరుగాలికే ఊగిసలాడే
గడ్డి గరికలకున్నంత జాలి
పరిపరి విధాల ఆలోచించే
నీటిజాడ లేని
కరుకైన రాతికొండలున్న చోట
పరివర్తనమంటే నేడు కరువే.

–శ్రీలత రమేశ్ గోస్కుల

చెట్టూ చేమలే చుట్టాలు
పట్టుపట్టిన దాఖలాలు
పట్టుబట్టల్లో ఒదిగిపోయిన
బుట్టబొమ్మలా ఫలదీకరణం
రంగుల ఆకు చిలకగా అవతారం.
ఇంద్రధనుస్సు రంగులను
ఇగురంగా పులుముకుని
కన్ను దెరువని విశ్వం కోసం
కమ్మని కలలను పంచుతుంది.
చిన్నా పెద్దలను అలరిస్తూ
చిరాయువుగా నిలుస్తుంది
అందాలన్నీ ఆరబోసుకుని
ఆరిందలా కులుకుతుంది.
మకరందపు జాడలను
గమ్మత్తుగ గుర్తిస్తూ
కుసుమ కోమలాలను
రెక్కల్లో పొదువుకుంటుంది.
ఆరబోసిన అందాలతో
ఆడవారికి పోలికలై
కవివరేణ్యులకు కవితై
వీణాపాణికి సమర్పించుకుంటుంది
ధన్య జీవి కథ సుఖాంతం.

–నగునూరి రాజన్న

స్ఫూర్తి శిఖరం అవార్డుల ప్రదానం

పురస్కార గ్రహితలతో అతిథులు..

హైదరాబాద్, డిసెంబర్ 27:ర్యాణి సకల కళావేదిక మరియు శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ మంథని ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో డిసెంబర్ 24,ఆదివారం రోజున మధ్యాహ్నం దూడపాక శ్రీధర్ సంపాదకత్వంలో వెలువడిన అమర కిరణం కవితా సంకలనాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ కవి, రచయిత విమర్శకులు భవానీ సాహిత్య వేదిక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆవేదనలోంచి, ఆలోచనల్లోంచి వెలువడే సృజనాత్మకత రూపమే కవిత్వం అన్నారు.వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న పలువురిని ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయి స్ఫూర్తి శిఖరం అవార్డులను అందిస్తున్న ఆర్యాణి మరియు గౌతమేశ్వర సంస్థల అధ్యక్షులు దూడపాక శ్రీధర్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఇరు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన సామాజిక, పర్యావరణ,కళా, వైద్య , సాహిత్య,సంగీత తదితర రంగాల్లో పేరుగాంచిన ప్రముఖులను జ్ఞాపిక, శాలువా, మెడల్ తో సత్కరించారు. సంస్థ ద్వారా సన్మానం పొందినవారు ఇంకా సమాజానికి విస్తృతమైన సేవలందించాలని సంస్థ అధ్యక్షులు శ్రీధర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రముఖ స్త్రీకంఠ గాయకులు, గిన్నీస్ బుక్ సర్టిఫికెట్ హోల్డర్ దీక్షితుల సుబ్రహ్మణ్యం, ప్రముఖ కవి పొర్ల వేణుగోపాలరావు, ప్రముఖ పర్యావరణ వేత్త పిట్టల రవిబాబు, ప్రముఖ రంగస్థల నటులు బి.యన్.కృష్ణవేణి పాల్గొన్న కార్యక్రమంలో మణి రాయల్ పుస్తకాన్ని సమీక్షించారు.

పుస్తకావిష్కరణలో అతిథులు.

భారతీయ హృదయ స్పందన మన జాతీయ గీతం

భారత దేశ చరిత్రలో తొలిసారి మన ప్రస్తుత జాతీయ గీతాన్ని 27 డిసెంబరు 1911న పాడడం మొదలైంది. 'జన గణ మన అధినాయక జయహే !' అంటూ సగర్వంగా ఆలాపన చేస్తే మనసు తేలికవడం, హృదయ స్పందనలతో దేశభక్తి పొంగి పొర్లడం మనకు నిత్య అనుభవం అవుతున్నది. దేశ విలక్షణ సంస్కృతి వారసత్వ సంపదల్లో ఓ ముఖ్య భాగంగా జాతీయ గీతం నిలుస్తున్నది. నా జాతీయ సగర్వ గీతంగా గత 76 ఏళ్లుగా భారతీయుల్ని ఏకం చేస్తూ "భిన్నత్వం లో ఏకత్వం" సాధనకు నిత్యం ఊతం ఇస్తున్నది. నోబెల్ బహుమతి గ్రహీత రబీంద్రనాథ్ ఠాగూర్ బెంగాలీ భాషలో రచించిన మన జాతీయ గీతం తొలిసారి 1911, 27 డిసెంబర్ శుభ గడియల్లో కలకత్తా నగరంలో నిర్వహించిన 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్' సమావేశాల వేదికపై రబీంద్రనాథ్ ఠాగూర్ సమీప బంధువు 'సరళాదేవి చౌధు రాని'తో కలిసి పాఠశాల విద్యార్థుల బృందం ఆలాపన చేయడం జరిగింది. 1905లో 'తత్వబోధిణి' పత్రికలో 'భారత విధాత' పేరుతో ప్రచురించబడిన బెంగాలీ భాషలో రచించిన ఈ జాతీయ గీతాన్ని, 1919లో ఆంగ్ల అనువాదంలో 'ది మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా'గా మదనపల్లి వేదికలో పాడడం, 11 సెప్టెంబర్ 1942న సంగీత వాయిద్యాల సహకారంతో పాడడం, 24 జనవరి 1950న రాజ్యాంగ సభ 'జాతీయ గీతం'గా ఆమోదించింది. మన జాతీయ గీతాన్ని 'కెప్టెన్ ఆబిద్ అలీ' హిందీ భాషలోకి అనువదించారు. 'అల్‌హైయ బిలావల్' రాగంలో ఈ గీతాన్ని ఆలాపిస్తున్నాం. ఇండియాతో పాటు బంగ్లాదేశ్‌కు కూడా జాతీయ గీతం అందించిన రబీంద్రనాథ్ ఠాగూర్ సాహిత్య కృషి మరువలేనిది.

జాతీయ గీత తెలుగు అనువాదం:

పంజాబు, సింధు / గుజరాత్ మహారాష్ట్రాలతో కూడిన పశ్చిమ తీర ప్రాంతాలు / తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, తుళు భాషలతో కూడిన ద్రావిడ ప్రాంతాలు / ఒరిస్సా మొదలైన రాష్ట్రాలతో కూడిన తూర్పు తీర ఉత్కళ ప్రాంతాలు / ఈశాన్య రాష్ట్రాలతో కూడిన బెంగాల్ ప్రాంతాలు / వింధ్య హిమాలయ పర్వతాలు / యమున గంగలు / పైకంటు ఎగిసే సముద్ర తరంగాలు / ఇవన్నీ? / తమరి శుభ నామమే తలుచుకుంటూ ఉన్నాయి / తమరి శుభ ఆశిస్సులనే కోరుకుంటున్నాయి / తమరి విజయ గాథనే పాడుకుంటున్నాయి / ఓ జనసమూహాల మనసుల అధినాయక / మీకు జయము ! / ఓ భాగ్య విధాత, మీకు జయము ! / నిత్య జయము.

జాతీయ గీతాలాపన నియమనిబంధనలు:

మన జాతీయ గీతాన్ని శ్రుతి శుద్ధంగా దాదాపు 52 సెకన్లలో ఆలాపన చేయడం పరిపాటి అవుతున్నది. పౌర, ప్రభుత్వ, రక్షణ, విద్యాలయాల శాఖలు నిర్వహించే సమావేశాల్లో అందరూ నిలబడి జాతీయ గీతాన్ని భక్తిశ్రద్ధలతో ఆలాపన చేయడం ఆనవాయితీగా మారింది. పది రకాల తీవ్ర జబ్బులతో బాధపడుతున్న పౌరులు జాతీయ గీతాలాపన సమయంలో నిలబడడం అనే నియమం నుంచి మినహాయించారు. త్రివిధ దళాలు సమర్పించే 'రాష్ట్రీయ సెల్యూట్ సలామా శస్త్ర' వందనం తరువాత విధిగా జాతీయ గీతాలాపన చేయాలి. త్రివిధ దళాలు/పోలీస్ కవాతులు, రాష్ట్రపతి రేడియో ప్రసంగాల ముందు తర్వాత/ రాష్ట్రాల పర్యటనలు, గవర్నర్ పర్యటనలు, జాతీయ పతాకం ఎత్తిన సమయాలు, ప్రభుత్వాల ముఖ్య ప్రత్యేక సమావేశాలు లాంటి వేదికల్లో అందరు నిలబడి భక్తి శ్రద్ధలతో జాతీయ గీతాలాపన విధిగా చేయాల్సి ఉంటుంది. జాతీయ గీతానికి గౌరవ ఇవ్వకపోవడం శిక్షార్హమని కూడా చట్టం చేయబడింది. వాస్తవానికి జనగణమన గీతాన్ని ఠాగూర్ గారు 5 చరణాల్లో రచించగా, అందులోని తొలి చరణాన్ని మాత్రమే జాతీయ గీతంగా స్వీకరించారు.

భరత జాతి గుండె చప్పుడు, దేశభక్తికి పర్యాయ పదం, భారతీయత ప్రతిస్పందించడం, భరతమాత ఒడిన చేరిన జాతికి అమ్మ పాడే అపురూప పాటగా మన జాతీయ గీతం నిత్యం మనకు స్ఫూర్తి కావాలి. మనల్ని విజేతలుగా నిలుపగల అమ్మ దీవెన మన జాతీయ గీతం కావాలి. అలసిన వారికి శక్తిని నింపి, ఆవేశపరులకు సహనం బహుకరించి, యువతకు మార్గనిర్దేశనం చేసి, పౌరులకు నిత్య చైతన్యం నింపుతున్న జాతీయ గీతాన్ని గౌరవించడం మన కనీస కర్తవ్యమని నిత్యం సుస్వరంగా అమితానందంగా ఆలాపిద్దాం, బాధ్యత కలిగిన భారత పౌరులుగా నిరూపించుకుందాం.

–(27 డిసెంబర్ "జాతీయ గీతాలాపన దినోత్సవం" సందర్భంగా)

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, 99497 00037

జనవరి 14 నుంచి మార్చి 30 వరకు రాహుల్ గాంధీ మరోసారి పాదయాత్ర..

న్యూఢిల్లీ, డిసెంబర్ 27:భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా కాంగ్రెస్ 'భారత్ న్యాయ యాత్ర' చేపట్టనుంది. జనవరి 14 నుంచి మార్చి 30వరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యాత్రను చేపట్టనున్నారు. 6,200 కిలో మీటర్ల మేర యాత్ర సాగనుంది.

మణిపూర్ నుంచి ముంబై వరకు 14 రాష్ట్రాల్లో 85 జిల్లాల్లో రాహుల్ 'భారత్ న్యాయ యాత్ర' కొనసాగనుంది. ఈ విషయాన్ని బుధవారం ఏఐసీసీ కార్యాలయం అధికారికంగా ప్రకటించింది.

భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా కాంగ్రెస్ 'భారత్ న్యాయ యాత్ర' చేపట్టనుంది. జనవరి 14 నుంచి మార్చి 30వరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యాత్రను చేపట్టనున్నారు. 6,200 కిలో మీటర్ల మేర యాత్ర సాగనుంది.

మణిపూర్ నుంచి ముంబై వరకు 14 రాష్ట్రాల్లో 85 జిల్లాల్లో రాహుల్ 'భారత్ న్యాయ యాత్ర' కొనసాగనుంది. జనవరి 14 వ తేదీన ఈ యాత్ర ప్రారంభం అయ్యి 14 రాష్ట్రాల గుండా.. 85 జిల్లాల్లో కొనసాగనుంది. మణిపూర్‌లో మొదలై.. ముంబై వరకు దాదాపు 6,200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగుతుంది. మార్చి 20వ తేదీతో యాత్ర ముగుస్తుంది. అయితే ఈసారి యాత్రకు భారత్ జోడో యాత్ర అని కాకుండా.. భారత్ న్యాయయాత్ర అని పేరు పెట్టినట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మీడియాకు తెలిపారు. రాహుల్ యాత్ర ఈసారి హైబ్రీడ్ మోడల్‌లో సాగనుంది. అంటే.. బస్సు ద్వారా, కాలినడక ద్వారా రాహుల్ యాత్ర కొనసాగుతుందని కేసీ వేణుగోపాల్ స్పష్టత ఇచ్చారు. భారత్ జోడో యాత్ర ఇచ్చిన గొప్ప అనుభవంతో రాహుల్ భారత్ న్యాయ యాత్ర చేయబోతున్నారు. ఇది రాజకీయ యాత్ర ఏ మాత్రం కాదు. ఈ సారి యువతను, మహిళలను, అణగారిన వర్గాలతో రాహుల్ ముఖాముఖి అవుతారని వెల్లడించారు.



ఉమ్మడిశెట్టి అవార్డు -2023 కవులకు విజ్ఞప్తి

36వ ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు -2023 పరిశీలన కోసం కవులు తమ కవితా సంపుటాలు పంపవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అవార్డు పరిశీలన కోసం 2023 సం॥లో ప్రచురింపబడిన కవితా సంపుటాలను మొదటి ప్రచురణ లు మాత్రమే పంపుకోవాలి.

న్యాయ నిర్ణేతల చేత ఎంపిక చేయబడినఉత్తమ కవితా సంపుటికి ఆరువేల రూపాయలు నగదు,మరియు షీల్డ్ తో కవికి సత్కారం ఉంటుంది.

10-01-2024 తేదీ లోగా నాలుగు ప్రతులుఈ చిరునామా కు పంపగలరు.

డా. రాధేయ, అవార్డు వ్యవస్థాపకులు13-1-606-1, షిర్డీనగర్, రెవిన్యూ కాలనీ, అనంతపురం -515001ఆంధ్రప్రదేశ్. మొబైల్ : 9985171411



కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక

'బుధవారం బాద్షా'

అడ్మిన్: రమాదేవి కులకర్ణి 8985613123 (ప్రథమ)

నిర్వహణ: శ్రీమతి సత్య నీలిమ

సార్థకం చేసుకో..!!

విలువైన కాలాన్ని వృధాచేస్తూ..
నాకు తగింది కాదని వదిలేస్తూ..
ఒకరికింద బతకడం ఇష్టం లేదంటూ..
వచ్చిన అవకాశాన్ని
చేజేతులా వదిలేస్తున్న వారెందరో..
ఉచితాలకు అలవాటు పడి
సోమరితనాన్ని ఒంటబట్టించుకుని
ఎవరో వస్తారు ఏదో చేస్తారనుకుంటూ..
అందుకో అవకాశమని
దారులు చూపుతున్నా
వదిలేస్త